ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

మంగళవారం 20, ఆగష్టు 2024 | 16 పేజీలు




9వ పేజీలో...

## భద్రాద్రి రామయ్య సేవలో కలెక్టర్

# చరిత్రంతా శిశు.. హత్యలే



2 లో..

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
గోదావరిలో శిశువు మృతదేహంపై మిస్టరీ దాదాపు వీడింది. తల్లి స్పృహలో లేని సమయంలో ప్రేమికుడు, వైద్యులు కలిసి చేసిన దురాఘతమని తేలిపోయింది. ఈ దారుణంపై ఎట్టకేలకు తల్లి నోరువిప్పడంతో అసలు విషయం వెలుగు చూసింది. శిశు హత్యల్లో చరిత్రకెక్కిన ఆ ఆసుపత్రే ఈ పాపంలోనూ పాలుపంచుకున్నట్లు రూఢీ అయింది. గోదారమ్మ ఒడిలో తేలియాడే మృతశిశువుల సాక్షిగా సదరు ఆసుపత్రిపై ఎన్నో ఆరోపణలున్నా చర్యలు లేకపోవడం శిశువుల పాలిట శాపంగా మారిపోయింది.

కాసులిస్తే కత్తులు దూసుడే

బ్రూణ హత్యలకు కేంద్రమవుతున్న భద్రాచలం

గోదారమ్మ సాక్షిగా వెలుగుచూసిన మరో దారుణం

గుర్తు తెలియని శిశువుమృతదేహంపై దాదాపు వీడిన మిస్టరీ

గోదావరిలో కనిపించిన మృత శిశువు ఘటనలో ఎట్టకేలకు మిస్టరీ వీడింది. ప్రేమ పేరుతో యువతిని శారీరకంగా లోబర్చుకొని ఆ యువతి గర్భం దాల్చడంతో సదరు ప్రేమికుడు, ఆసుపత్రి వైద్యులు కలిసి చేసిన

# ఆత్మీయంగా.. రక్షాబంధన్



రక్షాబంధన్ వేడుకలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆనందోత్సవాలతో జరిగాయి. సోదర ప్రేమకు ప్రతీకగా నిలిచిన రాఖీ పౌర్ణమి ఉత్సాహాన్ని సోదరీ సోదరులు సంబరంగా నిర్వహించారు. పాఠశాలల్లో విద్యార్థినీలు తమ తరగతిలో విద్యార్థులకు రాఖీ కట్టి తమ ఆత్మీయతను చాటుకున్నారు. అబ్బాయిల ముంజేతికి అమ్మాయిలు రాఖీ కట్టి మిఠాయి తినిపించి తమ సోదర ప్రేమను చాటి చెప్పారు. కాగా మంత్రి సీతక్క ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు రాఖీ కట్టి సోదరభావాన్ని చాటుకున్నారు.

వివరాలు లోపలి పేజీల్లో...



# పండుగపూట విషాదం



2వ పేజీలో...

## విద్యుత్ షాక్ తగిలి భార్యాభర్తలు మృతి

**కారేపల్లి,ఆగష్టు 19, ప్రభాతవార్త :**
రాఖీ పండుగ వేళ ఖమ్మం జిల్లా సింగరేణి మండలం బస్వాపురం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. విద్యుద్ఘాతంతో భార్యాభర్తలు మృతి చెందారు. దీంతో వారి ఒక్కగానొక్క కూతురు అనాథగా మిగలటంతో గ్రామంలో విషాధఛాయలు నెలకొన్నాయి. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం సీతారాంపురం గ్రామ పంచాయతీ బస్వాపురానికి చెందిన బానోతు శమీనా(36), భర్త బానోతు శ్రీను(40) దంపతులు సోమవారం ఇంటివద్ద విద్యుత్‌షాక్‌కు గురికావడంతో మృతి చెందారు. బానోతు శమీనాకు దండెంపై బట్టలు ఆరేస్తుండగా విద్యుత్ షాక్‌కు గరైంది.





# ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ డే



వివరాలు లోపలి పేజీల్లో...

# చరిత్రంతా శిశు హత్యలే ..

(మొదటి పేజీ తరువాయి..)

శిశుహత్యగా తెలిసింది. వివరాలలోకి వెళితే... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరిసీతరామరాజు జిల్లా చింతూరు మండలానికి చెందిన యువతిని ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం రేపాకగొమ్ము గ్రామానికి చెందిన కారం సిద్దు అనే యువకుడు ప్రేమించాడు. పెళ్ళిచేసుకుంటానని ఆ యువతిని లోబరుచుకుని గర్భవతిని చేశాడు. గర్భాన్ని పోగొట్టే దురుద్దేశ్యంతో ఆ యువతికి కొన్ని మాత్రలు వేయడంతో తీవ్ర అస్వస్థతకు గురైన ఆ యువతిని బ్రూణ హత్యల నిలయంగా పేరున్న భద్రాచలంలోని ఓ ఆసుపత్రికి తీసుకొచ్చారు. ఆ యువతి స్పృహలో లేని సమయంలో సదరు ఆసుపత్రి వైద్యులు అబార్షన్ చేసి శిశువును ఆ యువతి ప్రియుడికి అందజేశారు. కాగా ఈ నెల 13న మృత శిశువు కంటపడడంతో జాలర్లు పోలీసులకు సమాచారం ఇచ్చారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తన్న సమయంలో ఎట్టకేలకు ఆ యువతి మీడియా ముందుకు రావడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది.

**–శిక్ష పడాల్సిందే ..**
**–బాధితురాలి డిమాండ్**

జరిగిన దారుణాన్ని బాధితురాలు మీడియాకు వివరించారు. గత రెండు సంవత్సరాల నుంచి చింతూరు గ్రామానికి చెందిన కారం సిద్ధు అనే వ్యక్తి తనను ప్రేమిస్తున్నాడని, ఆ క్రమంలో తాను గర్భం దాల్చగా సిద్దు తల్లిదండ్రులు మణుగూరులో ఉన్న వాళ్ళ అత్తయ్య అందరూ కలిసి తనను అబార్షన్ చేయించుకోవాలని ఎన్నో ఇబ్బందులు పెట్టారని తెలిపింది. భద్రాచలంలో ఓ ఆసుపత్రికి తీసుకుని వచ్చి తాను స్పృహ లేకుండా ఉన్న సమయంలో అబార్షన్ చేసి నా శిశువుని గోదావరి బ్రిడ్జి కింద పడేశారని ఆవేదన వ్యక్తం చేసింది. మీడియాలో చూసిన తరువాత ఆ బిడ్డ నా బిడ్డేనని మా అక్క చెప్పినదని తెలిపింది. మోసం చేసిన డాక్టర్‌ను, సిద్దుతో పాటు అతని కుటుంబసభ్యులు అందరిపై కేసు నమోదు చేసి శిక్షించాలని ఆమె వేడుకొంది.

**–ఆసుపత్రిని సీజ్ చేయాలి**
**–డాక్టర్ సర్టిఫికేట్‌ను రద్దు చేయాలి**
**–సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ పార్టీ డిమాండ్**

శిశు హత్య సంఘటనపై పూర్తి విచారణ చేసి వైద్యశాఖ అధికారులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ స్పందించి హస్పిటల్‌ను సీజ్ చేయాలని, డాక్టర్ సర్టిఫికేట్‌ను రద్దు చేయాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ నాయకులు దాసరి సాయి, మునిగేలా శివప్రశాంత్‌లు డిమాండ్ చేశారు. రెండు రోజుల్లోనే దోషులపై కఠిన చర్యలు ఉంటాయని ఐటిడిఏ పీవో హామీ ఇచ్చారని అన్నారు. ఈ ఘటనపై చర్యలు తీసుకోవాలని, లేని యెడల సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ పార్టీ ఆధ్వర్యంలో సదరు హస్పిటల్ ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

**–ఈ విషయంపై ప్రభాతవార్త పట్టణ సీఐను వివరణ కోరగా**

సదరు బాధితురాలు ఇప్పటి వరకు పోలీసు స్టేషన్‌కు వచ్చి ఎటువంటి ఫిర్యాదు ఇవ్వలేదు. శిశువు మృతదేహం లభ్యమైన నాడు అనుమానస్పద మృతి కింద కేసు నమోదు దర్యాప్తు చేస్తున్న తరుణంలో సదరు మహిళ ఆ శిశువు నా శిశువునే అంటూ మీడియా ముందు వివరించిన వీడియో తమకు చేరింది. ఆ మహిళ గురించి అన్వేషిస్తున్నాం.

తన చరవాణి సైతం స్విచ్‌ఆఫ్ వస్తుంది. మహిళ అందుబాటులోకి రాగానే ఫిర్యాదును స్వీకరించి దర్యాప్తు ముమ్మరం చేస్తామని పట్టణ సీఐ సంజీవరావు తెలియజేశారు.

# మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలి

## కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్




**ముదిగొండ ఆగష్టు 19, ప్రభాతవార్త :**
మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు. సోమవారం ముదిగొండ మండలంలో ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. మహిళా సమాఖ్యాలు ప్రభుత్వం అందించే సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మహిళా శక్తి యూనిట్లపై ఏర్పాటు చేసిన మహిళా సంఘాల సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ వారి నుంచి వివరాలు అడిగి తెలుసుకొనియూనిట్ల మీద సూచనలు సలహాలు అందచేశారు. ఈ సందర్భంగా ధనలక్ష్మీ మహిళా గ్రామ సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా శక్తి గ్రూపులో భాగంగా ఇందిరా క్లాత్ స్టోర్‌ను ప్రారంభించారు. అనంతరం గోకినేపల్లిలో ఐస్‌క్రీమ్ పార్లర్ ఫోటోస్టూడియో ను కూడా కలెక్టర్ సమక్షంలో ప్రారంభోత్సవం చేశారు. ఐస్‌క్రీమ్ పార్లర్‌కు బ్యాంక్ లింకేజీ రు. 3 లక్షలు, ఇందిరా క్లాత్ స్టోర్ కు రు.2 లక్షలు, ఫోటోస్టూడియోకు రు. లక్ష చొప్పున వాటిని స్థాపించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్‌డివో పద్మ, డిపియం దరగయ్య, ఎపియం కల్పన, సిసి లు అనురాధ, రామారావు, నాగేశ్వరరావు, హరికృష్ణ, సైదులుతో పాటు మండలంలో పనిచేస్తున్న గ్రామ దీపికలుపాల్గొన్నారు.

# ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**ఖమ్మం, ఆగస్టు 19, ప్రభాతవార్త :**
ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నూలు పౌర్ణమి (రక్షాబంధన్) వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కరమర్తపు మురళి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పురోహితులచే వేదమంత్రాల ఉచ్చరణతో పురుషులకు నూతన జంజదారణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం నరపధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు, ఖమ్మం నగర అధ్యక్ష కార్యదర్శులు పెండెం జనార్ధన్, బండారు శ్రీనివవాస్‌రావు, ఉద్యోగ విభాగ అధ్యక్షులు రచ్చ శ్రీను, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాటి శ్రీను, విశ్రాంత ఉద్యోగ విభాగ అధ్యక్షులు దుస్స సత్యనారాయణ, యువజన అధ్యక్ష కార్యదర్శులు పులిపాటి సత్యనారాయణ, మహిళా విభాగం అధ్యక్షురాలు గడ్డం సునీత, కార్యదర్శి సంధ్యారాణి, ఉమ, లక్ష్మీ, కమర్తపు గోపాల్‌రావు, పంతంగి అశోక్, గుర్రం కవి, బండారు చిన్న కనకయ్య, రమణ యలగందుల సత్యనారాయణ, డి. శ్రీను, జివి.ఆర్. తదితరులు పాల్గొన్నారు.

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**



బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా రాఖీ పౌర్ణమి సందర్భంగా అన్నా చెల్లెల్లు, అక్క దమ్ముళ్లతో ప్రతి గ్రామంలో సోమవారం సందడి వాతావరణం నెలకొంది. ప్రధాన కూడలిలో రాఖీల దుకాణాలు కళకళలాడాయి. స్వీట్లు షాప్‌లు జనాల సందడి వాతావరణం కనిపించింది.

**మధిరరూరల్, ప్రభాతవార్త:**



మండల పరిధి లోని అన్ని గ్రామాల్లో రాఖీపౌర్ణమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అక్కాచెల్లెళ్లు అన్న దమ్ములకు రాఖీలు కట్టి ప్రేమాభి మా నాలను చాటు కున్నారు. సైదిల్లీపురం మాజీ సర్పంచ్ పులిబండ్ల చిట్టి బాబుకు మధిర టౌన్ సంధ్య రాఖీకట్టారు. అన్న దమ్ములకు రాఖీలు కట్టేందుకు అక్కాచెల్లెళ్లు సుదూర ప్రాంతాల నుంచి తరలి రావడంతో ఇళ్లు కళకళలాడాయి.







# పండుగ పూట విషాదం

(మొదటి పేజీ తరువాయి..)

అక్కడే ఉన్న భర్త గమనించి ఆమెకు గుండె జబ్బు ఉండటంతో అలా ఉండి పోయిందేమోనని భావించి మంచంపైకి తీసుకవద్దామని ఆమెను పట్టుకున్నాడు. అప్పటికే దండెం ఇనుపరాడ్డుకు తెగిన విద్యుత్ వైర్లు అంటుకుని విద్యుత్ ప్రవహించి ఇరువురు దంపతులు అక్కడికక్కడే మృతి చెందారు. ఆ దంపతులకు ప్రియాంక అనే కూతురు ఉంది. కాగా రాఖీ పౌర్ణమి వేళ భార్యాభర్తలు ఇద్దరు మృతి చెందడం వారి కూతురు అనాధగా మారటం పలువుర్ని కంట తడి పెట్టించింది.

# ఎంపి వద్దిరాజు ప్రత్యేక పూజలు

**ఖమ్మం, ఆగస్టు 19, ప్రభాతవార్త :**



రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర – విజయలక్ష్మి పుణ్య దంపతులు రాఖీ పౌర్ణమి సందర్భంగా సోమవారం ఆంధ్రప్రదేష్ రాష్ట్రంలోని ఏలూరు జిల్లా, చింతలపూడి మండలం నరపగడవరంలో కొలువైన శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర సమేత జయశంకరబాల కనకదుర్గాదేవి శివపంచాయతన క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రవిచంద్ర – విజయలక్ష్మి గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ సిబ్బంది పూజారులు వీరికి మహా కలశం, పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఆ తర్వాత శివ పార్వతుల కళ్యాణం జరిపించారు. స్వామి వారికి పూలమాల, పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఎంపీ రవిచంద్ర – విజయలక్ష్మి దంపతులు మాతృశ్రీ యోగినీమాత ఆశీస్సులు తీసుకున్నారు. వేద పండితుల ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.

# ఇనపాల శివకుమార్‌కి ప్రతిష్టాత్మక అవార్డ్

**ఖమ్మం, ఆగస్టు 19, ప్రభాతవార్త :**



185వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఆంధ్రనరపదేశ్‌వారు నిర్వహించిన ఫోటోగ్రఫీ నిర్వహించచడం జరిగింది. ఈ కాంపిటేషన్లో సుమారు 850 ఫోటోస్ రావడం జరిగింది. ఇందులో ఐదు సెక్షన్స్ నిర్వహించచడం జరిగింది. బ్లాక్ అండ్ వైట్ కలర్ నేచర్ ఫోటో జర్నలిజం ట్రావెల్ నిర్వహించచడం ఖమ్మం జిల్లాకు చెందిన ఇనపల శివకుమార్ బ్లాక్ అండ్ వైట్ విభాగంలో సర్టిఫికెట్ ఆఫ్ మెరిట్ అవార్డ్ రావడం జరిగింది. పాలొనగనడంజరిగింది. దీనికి ముఖ్య అతిథిగా మండల బుద్ధ ప్రసాద్ (అవనిగడ్డ శాసనసభ్యులు) స్పెషల్ థాంక్స్ నను ఈ రోజు ఇస్తాకి తీసుకొని వచ్చిన హుసేన్ ఖఖాన్ మా గురువుగారికి హృదయ పూర్వక ధన్యవాదాలు

# 8 లక్షలకు దివాళా పిటిషన్ దాఖలు

**ఖమ్మం లీగల్, ఆగస్టు 19, ప్రభాతవార్త :**
ఖమ్మం పట్టణం శుక్రవారపేటకు చెందిన మహ్మాద్ హమీద్ ఆలీ మొత్తం 5 గురుని ప్రతివాదులుగా చూపిస్తూ మొత్తం రూ. 8,48,378/–లకు దివాళ పిటిషన్ దాఖలు చేశాడు. దివాళా దారుడు ల్యాబ్‌కు సంబంధించిన వస్తువులను అమ్మటం చేసేవాడు. ఈ వ్యాపారంలో పెట్టుబడి కోసం బంధువుల దగ్గర, స్నేహితుల దగ్గర అధిక వడ్డీలకు అప్పులు తీసుకొని ఈ వ్యాపారంలో పెట్టుబడి పెట్టడంతో నష్టం రావడంతో రుణ దాతల నుండి ఒత్తిడి అధికమవడంతో గత్యంతరం లేని పరిస్థితిలో మొత్తం 5 గురిని ప్రతివాదులుగా చూపిస్తూ, తన న్యాయవాది ద్వారా ఖమ్మం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో దివాళా పిటిషన్ దాఖలు చేశాడు.

# ప్రయాణికుడి ప్రాణాలు కాపాడిన ఆర్టీసి నర్సంపేట డిపో సిబ్బంది

*నర్సంపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త*

ఆర్టీసి సంస్థ ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే కాదు. ప్రయాణికుల ప్రాణాలను సైతం కాపాడగలమని నిరూపించి మానవత్వం చాటారు. ఆర్టీసి నర్సంపేట డిపోకి చెందిన సిబ్బంది. ఆదివారం ఆర్టీసి నర్సంపేట డిపోకు చెందిన టీఎస్ 24జడ్0023 నెంబర్ గల ఎక్స్‌ప్రెస్ బస్సు హనుమకొండ నుండి నర్సంపేటకు బయలుదేరింది. నర్సంపేట బస్టాండ్ రాగానే బస్సులోని ప్రయాణికులందరు దిగిపోతుండగా 21 సంవత్సరాల యువకుడు పిట్స్ వచ్చి కొట్టుమిట్టాడుతున్నాడు పడిపోయి గమనించిన ఆన్ డ్యూటి కండక్టర్ మంద రాజు అప్రమత్తమై ఆలస్యం చేయకుండా అంబులెన్స్ 108కు, డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మికి ఛరవాణిలో



సమాచారాన్ని అందించాడు. బస్సులో ప్రయాణం చేస్తున్న ఒక ప్రయాణికుడైన డాక్టర్ స్పందించి పిట్స్‌తో ఉన్న ఆ యువకుడికి వెంటనే ప్రథమ చికిత్స అందించాడు. అంబులెన్స్ రాక ఆలస్యం కావడంతో డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి సూచన మేరకు అదే బస్సును పోలీసులు, డీఐ తోటకూరి వెంకటేశ్వర్లు డ్రైవర్ కెవెన్‌గౌడ్, కండక్టర్ మంద రాజులు వెంటనే స్థానిక పట్టణంలో గల ప్రభుత్వ జిల్లా దవఖానకు తరలించి వెంటనే డాక్టర్లు ఆ ప్రయాణికుడికి వైద్య సేవలు అందించి ప్రాణాలు కాపాడగలిగారు. ఇలా సకాలంలో ఆ ప్రయాణికుడి ప్రాణాలు కాపాడి మానవత్వం చాటిన కండక్టర్ మంద రాజు, డ్రైవర్ కెవెన్ గౌడ్‌ను డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి అభినందించగా ప్రయాణికుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆ యువకుడిది మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన పేరుపుగొండ అజయ్‌గా గుర్తించిన ఆర్టీసి అధికారులు ఇతడి వద్ద లభించిన రెండు 40వేల విలువైన సెల్‌ఫోన్‌లను, కొంత నగదు సొమ్మును అతడి బంధువులకు అందించి స్ఫూర్తిగా నిలిచారు.

## ఘనంగా ఫోటోగ్రఫి దినోత్సవ వేడుకలు

*నర్సంపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త*



నర్సంపేటలో 185వ ప్రపంచ ఫోటో గ్రఫీ దినోత్సవ వేడుకలు మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఫోటో కెమెరా పితామహుడు లూయిస్ మండే డాగురే చిత్రపటానికి పూలమాల వేసి పతాకావిష్కరణ చేశారు. డాగురేను పుట్టిన రోజు పురస్కరించుకొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణి చేసుకుతన్నారు. అనంతరం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షులు గిరగాని దుర్గేష్ మాట్లాడుతూ అందరి ఐక్యమత్యంతో ఉండి ఆర్థికంగా బలోపేతం కావాలని అన్నారు ఈ కార్యక్రమంలో గౌరవ అద్యక్షులు గట్ల అమరేందర్, ప్రధాన కార్యదర్శి దొంతి సంతోష్‌గౌడ్, కోశాధికారి తక్కలపల్లి సోమేశ్వర్, ఉపాధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, సహాయ కార్యదర్శి సయ్యద్‌జావిద్, అలంపల్లి నరేష్, బండారు సురేష్, కుసుమ శంకర్, బేతి విశ్వబిందు, బేతి కన్నయ్య, తాడికొండ శివ, శ్రీనివాస్‌రెడ్డి, సిరమల నరేందర్, వల్లాజి సతీష్, చేరాల రాజు, గిన్నారపు అనిల్, ఆకుల రాజు, ఆకారపు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

**ఖానాపురంలో...:**ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో యూనియన్ కమిటీ అధ్యక్షులు తడుగుల స్వామి జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు తోడి కోటి, సంఘ ఉపాధయక్షులు జాడి కిరణ్, కోశాధికారి పొలసాని రవి, ప్రధాన కార్యదర్శి తోడి కుమార్, గౌరవ అధ్యక్షులు భయ్యా శ్యామ్‌తో పాటు జాడివెంకటేష్, నాగరాజు, బానోతు శ్రీను, కల్లెపు రాజు, జనగాం ప్రవీణ్, కార్తిక్, సతీష్, వెంకటేష్, ఆకుల శ్రీను, సాయి, వాసు తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్‌లో రక్షాబందన్ సంబరాలు

*నర్సంపేట, ఆగస్టు 19,ప్రభాతవార్త*



అన్నా చెల్లెల్ల అనురాగ బందానికి అక్కాతమ్ముల్ల ఆప్యాయత బందానికి ప్రతీకగా జరుపుకునే రక్షాబందన్ పండుగను డివిజన్‌లో సోమవారం ప్రజలు ఎంతో సంబురంగా నిర్వహించుకున్నారు. ప్రతి సంవత్స రం శ్రావణమాసంలో వచ్చే ఈ రాఖీ పౌర్ణమిని పురస్కరిం చుకొని ఆడపడుచులు తమ అన్నదమ్ముళ్ల రక్షణ కోరుతూ రాఖీలు కడుతుంటారు. ప్రతి ఒక్కరు అనురాగ అప్యాయతలు కలిగి ఉండాలని కోరుకుంటూ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. అదేవిధంగా స్నేహితులు సైతం వారి క్షేమాన్ని కోరుకునే వారికి రాఖీలు కట్టి ఎల్లప్పుడు సంతోషంతో సు:ఖశాంతులతో వర్ధిల్లాలని ఆడపడుచులు దీవిస్తూ రాఖీలు కట్టారు.

## పలు గ్రామాల్లో సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు పంపిణి

*చెన్నారావుపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త*



మండలంలోని పలు గ్రామాల్లో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులకు అందించారు. పత ముగ్ధంపురం గ్రామంలో గాండ్ల ప్రదీప్ కట్టూరి మంజుల, కొండపర్తి దివ్య జ్యోతి, నాంపల్లి సంపత్‌కు అనారోగ్య కారణంగా వైద్య ఖర్చుల నిమిత్తం సిఎం రిలీఫ్‌ఫండ్ కింద మొత్తం 70500 రూపాయల చెక్కులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల ప్రకారం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ననుమాస వీరస్వామి, మాజీ ఉపసర్పంచ్ ననుమాస కర్ణాకర్, కాంగ్రెస్ నాయకులు పోలెపల్లి బిక్షపతి, అలువాల శ్రీను, శంకేశి రంజిత్, యూత్ గ్రామ పార్టీ అధ్యక్షులు గాండ్ల రాజేందర్, వల్ల ఉప్పల్య, కొండపర్తి గంగాధర్, మాదాసి సునీల్, మాదాసి రమేషన, పఠాన్ యాకుబ్, తదితరులు పాల్గొన్నారు.

**-చెరువుకొమ్ముతండాలో...**

మండలంలోని చెరువుకొమ్ముతండాకు చెందిన బాధితులు వాంకుడోతు నవీన్ రూ.19500 భూక్య వినోద విజయలకు రూ.16000 సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి ఎల్లాయిగూడెం మాజీ ఎంపిటిసి రమబాయి, మైబుసింగ్‌రాథోడ్ అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వార్డు మెంబర్లు కొర్ర మోహన్, భూక్య వస్త్రాం, రవి, జఫర్, తదితరులు పాల్గొన్నారు.

**-ఖాదర్‌పేటలో....**

సీఎం రిలీఫ్ చెక్కులను బాధిత కుటుంబాలైన ముసుకు వినయ్ లక్కర్స్ శృతిలకు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు గూడ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్కల్‌చెడలో ఎమ్మెల్యే దొంతి జన్మదిన వేడుకలు

*చెన్నారావుపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త*



మండలం లోని అక్కల్‌చెడ గ్రామంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జన్మదిన వేడుకలు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశేరు రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణిచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూటి పావని రమేష్, మాజీ ఉపసర్పంచ్ వీరన్ననాయక్, బోనగిరి సారయ్య, గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వెంకన్న, బోనగిరి స్వామి, బాదావత్ వీరునాయక్, భూక్య సురేష్, ముత్యం భద్రయ్య, పెద్దమ్మల రాజేందర్, ఇస్లావత్ స్వామి, ఆకుల అశోక్, ఈర్ల వనిత, శ్రీను, చందర్, మధుగౌడ్, నర్సయ్య, ఇస్లావత్ పోటియా, రాంచంద్రు, వీరన్న, బాబు, బిక్షపతి, బాదావత్ బాలు, సురేష్, తేజావత్ శివ, భూక్య రాజు, నవీన్,రాజు, శివ, శ్రీను, నర్సింహా, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

*మధిరరూరల్, ఆగస్టు 19, ప్రభాతవార్త:*



రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందిన సంఘటన మునిసిపాలిటీ పరిధిలోని జిలుగుమాడు గ్రామసమీపంలో ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. మండల పరిధిలోని సిరిపురం గ్రామానికి చెందిన కనకపూడి వంశీ(26)పెయింటర్ గా పనిచేస్తున్నాడు. ఆదివారం అర్ధరాత్రి సమయంలో మధిర నుంచి గ్రామానికి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా జిలుగుమాడు గ్రామసమీపంలో స్తంభాన్ని ఢీకొట్టాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆర్కే రెస్క్యూటీం సహకారంతో తీవ్రంగా గాయపడిన వంశీని మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం ఖమ్మం తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు.

## ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



*మధిరరూరల్, ఆగస్టు 19, ప్రభాతవార్త:*

ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలను సోమవారం ఫొటోగ్రాఫర్ల యూనియన్ ఆధ్వర్యంలో మధిరలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కెమెరా సృష్టికర్త లూయిస్ డాగ్‌రే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆర్కేఫౌండేషన్ అనాథ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మధిర మండల ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ ప్రెసిడెంట్ అంగడాల పార్వతీ గోపినాథ్, సెక్రటరీ యడవల్లి శ్రీధర్, గౌరవాధ్యక్షుడు శ్యామారావు, జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివరావు, రాంబాబు, బిక్కి లక్ష్మణ్, రత్నాకర్, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, జగన్, నవీన్, కిరణ్, నరేంద్ర, మీరా, విజయ్, శ్రీకాంత్, కార్తీక్, జైపాల్, ఆర్కే ఫౌండేషన్ నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ, జ్యోతి, సుదర్శన్ పాల్గొన్నారు.

## గురిజాల పాఠశాలలో రక్షాబందన్ వేడుకలు

*నర్సంపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త*

అన్నా చెల్లెళ్ల అనుబంధం అనురాగం, మానవీయ సంబంధాలను విశ్వమాన సౌభ్రాతృత్వాన్ని నేటి తరాలకు తెలియజేయాలన్నా తపనతో జడ్పిహెచ్ఎస్ గురిజాల పాఠశాలలో రక్షాబంధన్ కార్యక్రమాన్ని స్ఫూర్తిదాయకంగా నిర్వహించారు. జి రామచంద్రరావు మాట్లాడుతూ పాఠశాలలో చిన్ననాటి నుండే సోదరా సోదరీమణులు కలిసి మెలిసి చదువుకోవాలని ఉద్బోధించారు. పిఆర్‌పిత ఈచంద్రశేఖర్, చంద్రకళ, నాగమణి, ఎండి రాయబోస్, వి.రవికుమార్, బి.రవీందర్, ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని స్ఫూర్తిదాయకంగా నిర్వహించారు.

## తమ్ముడిపై మమకారాన్ని మర్చిపోలేక విగ్రహానికి రాఖీలు

*చెన్నారావుపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త*

రక్తబంధంతో పుట్టిన తమ్ముడు కళ్లముందే లేక దూరమైన అప్యాయత అనురాగం సోదరభావాన్ని మర్చిపోలేక ఇద్దరు సోందరీమణులు తమ్ముడి విగ్రహానికి రాఖీలు కట్టి అక్క తమ్ముడి అనుబంధాన్ని చాటుకున్న సంఘటన మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో సోమవారం నెలకొంది. గ్రామానికి చెందిన బోనగిరి ఐలయ్య సారయ్య దంపతులకు కుమార్తెలు శిరీష, ప్రవళికలు కుమారుడు హరిప్రసాద్ కాగా గత కొద్ది సంవత్సరాల క్రితం హరిప్రసాద్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ఈ క్రమంలో కుమారుడిపై ప్రేమను చంపుకోలేక తల్లిదండ్రులు తన పంట పొలం వద్ద విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. కాగా సోమవారం రాఖీ పండుగను పురస్కరించుకొని వారిద్దరు తమ్ముడి విగ్రహానికి రాఖీ కట్టి తన యొక్క సోదర భావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్నబోయిన అనిల్, సంకెళ్ల శ్రీకాంత్ తదతరుల పాల్గొన్నారు.




## ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదానం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



పట్టణంలోని గోదావరి కరకట్ట వద్ద గౌతమి ఘాట్ ఫోటోగ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షుడు ఫణీంద్ర ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగ్యురే చిత్రపటానికి, యూనియన్ గౌరవ అధ్యక్షుడు రేడిన్ ల్యాబ్ రమేష్ పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. అనంతరం కూనవరం రోడ్డులో ఉన్న సరోజిని వృద్ధాశ్రమంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 40 మంది ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

## ఏటిఏ నూతన జిల్లా ప్రధాన కార్యదర్శిగా నానమాద్రి సత్యనారాయణ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో భద్రాచలం పట్టణానికి చెందిన ఉపాధ్యాయుడు నానమాద్రి సత్యనారాయణను ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ జిల్లా నూతన ప్రధాన కార్యదర్శిగా నియమించింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రేసు వెంకటేశ్వర్లు, పలువురు ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఏటిఏ మండల ప్రధాన కార్యదర్శి తెల్లం శ్రీనివాసరావు, కలం సత్యనారాయణ, కుంజా బక్కయ్య, ఎట్టి సీతారాయమ్మ, సోడి శ్రీదేవి, కాక శ్రీదేవి, చవలం వెంకటేష్, మెస్ సంతం తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి దేవస్థానంలో ఘనంగా హయగ్రీవ జయంతి

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో సోమవారం హయాగ్రీవ జయంతిని పురస్కరించుకుని స్వామి వారికి అభిషేకాలు, హోమాలు ఘనంగా జరిగాయి. విద్యకు అధిపతి అయిన హయగ్రీవుడిని పూజించడం వలన సకాల శుభాలు కలుగుతాయని స్థానాచార్యులు విశ్లేషించారు. అనంతరం విద్యార్థులు దేవస్థానం తరుపున పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వైద్య అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సారపాక, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండలంలోని సారపాక విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న సారపాక, మోతె, ఇరవెండి గ్రామాలలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ శాఖ సారపాక సెక్షన్ అధికారులు సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. 33కేవీ లైన్ మరమ్మత్తులలో భాగంగా అంతరాయం ఏర్పడనుందని కావున వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## ఫోటోగ్రాఫర్స్ ఔదార్యం

సారపాక, ప్రభాతవార్త ::



ప్రపంచ ఫోటో గ్రఫీ డేను పురస్కరించుకుని బూర్గంపహాడ్ మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దాసరి బాలకృష్ణ, సెక్రటరి ఆవుల వెంకట రమణారెడ్డి, కోశాధికారి మేడి శేషగిరి, జిల్లా కన్వీనర్ పంపన రమేష్ ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. అనంతరం అసోసియేషన్‌లో సభ్యుడైన బిజ్జం కృష్ణారెడ్డి మరణించి 4 సంవత్సరాలు కావస్తున్న తరుణంలో వారి పిల్లలకు అసోసియేషన్ తరుపున రూ.10వేల చెక్కును వారి చదువు నిమిత్తం అందజేశారు. ఫోటోగ్రాఫర్‌లు రాంగోపాల్‌రెడ్డి, నాగరాజు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



దుమ్ముగూడెం మండలం యరబోరు గ్రామంలో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదం కారణంగా సర్వం కోల్పోయిన ముర్రం లక్ష్మీ కుటుంబానికి దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ కమిటీ రూ.3500 చిరు సహాయ చేసి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల అధ్యక్షులు వీరమచినేని వినిల్, మాజీ మండల అధ్యక్షులు లంక అబ్బులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేల్ల శేఖర్, మండల యువజన నాయకులు తెల్లం హరికృష్ణ, లంక సంపత్, కారం నవీన్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



మండలంలోని ములకపాడు గ్రామంలో గల మహేంద్ర ఫోటో స్టూడియోలో సోమవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఫోటోగ్రాఫర్లు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఫోటోగ్రఫీ పితామహుడు జాయిస్ జాక్వెస్ మాండే డాగురె చిత్రపటానికి సీనియర్ ఫోటోగ్రాఫర్స్ లోహిత ఫోటో స్టూడియో అధినేత పూదోట సూరిబాబు, పుట్ట శ్రీరామ్ మూర్తిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు, ఫోటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు మడకం మహేంద్రనాథ్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఫోటోగ్రఫర్ల సంక్షేమం, అభివృద్ధి గురించి కూడా ఆలోచన చేసి ఆదుకోవాలని, రాష్ట్రంలో ఫోటోగ్రాఫర్లు ఆర్థికంగా దయనీక స్థితిలో ఉన్నారని అన్నారు. దుమ్ముగూడెం మండల కేంద్రంగా ఫోటోగ్రాఫర్లకు ఒక కార్యాలయం కోసం కొంత స్థలం కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం భవిష్యత్ కార్యాచరణ, ఫోటోగ్రాఫర్ల ఐక్యత, సంక్షేమం, అభివృద్ధి గురించి చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మండల కార్యదర్శి దారిశెట్టి రవి, కోశాధికారి శ్యామల రవివర్మ, ఫోటోగ్రాఫర్లు పిలక నాగేశ్వరరావు, చిన్నబాబు, పవన్, జంపన్న, బాలరాజు, గంగరాజు, సర్వేశ్వరరావు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రక్షాబంధాన్ వేడుకలు

భద్రాచలంటౌన్,ఆగష్టు19, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలో సోమవారం రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. సోదరీమణులు తమ సోదరులకు రాఖీలు కట్టి ప్రేమానురాగాలు చాటుకున్నారు. సోదరుల ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా అక్కా చెల్లెళ్ళకు బహుమానాలు అందజేశారు. రాఖీపౌర్ణమి ప్రాధాన్యతను గుర్తించి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సుదూర ప్రాంతాల్లో ఉంటున్న వారంతా తమ సోదరుల వద్దకు చేరుకుని రాఖీలు కట్టి అనుబంధాన్ని చాటుకున్నారు. పండుగ వాతావరణంలో కుటుంబసభ్యుల మధ్య వేడుకలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. స్వీట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు.



## ఘనంగా రాఖి పౌర్ణమి వేడుకలు

మరిపెడ,ఆగష్టు19,ప్రభాతవార్త

అన్నాచెల్లెల అనుబంధానికి ప్రతీక అయిన రాఖి పౌర్ణమి వేడుకలు సోమవారం మరిపెడ మండలకేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. పుట్టినింటి నుండి మెట్టినింటికి వెళ్లిన చెల్లెల్లు అన్నలకు, తమ్ముళ్లకు రాఖిలు కట్టి ఈ బంధం జన్మజన్మలా కొనసాగాలని ఆశీర్వాదం అందుకున్నారు. మిఠాయిలను పంచుకొని రాఖి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. దీంతో పట్టణంలోని స్వీటు దుకాణాలు, రాఖి దుకాణాల్లో సందడి నెలకొనడంతో పండుగ వాతావరణం నెలకొంది.

## పోలీస్ స్టేషన్‌లో రక్షాబంధన్ వేడుకలు

బయ్యారం,ఆగష్టు19,ప్రభాతవార్త

సొదర భావానికి ప్రతీక అయిన రాఖి పౌర్ణమిని పురస్కరించుకొని సోమవారం మహిళలు స్థానిక పోలీస్ స్టేషన్‌లో సిఐ రవికుమార్, పోలీస్ సిబ్బందికి రాఖిలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరు రాఖి పండుగను సొభ్రాతృత్వం వెల్లివిరిసేలా ఆనందోత్సవాలతో జరుపుకుంటారని, తమ సొదరిమణులకు ఏ ఆపద రాకుండా ఎల్లవేళలా అండగా నిలబడుతామని సొదరులు భరోసా అందించడం ఈ పండుగ విశిష్టత అని సిఐ గుర్తు చేశారు.

## గాంధీజి కలలు కన్న గ్రామ స్వరాజ్యం అంటే ఇదేనా..?

**-గ్రామగ్రామాన వందల సంఖ్యలో బెల్టుషాపుల నిర్వహణ**

**-పల్లెల్లో కొనసాగుతున్న అక్రమ మద్యం అమ్మకాలు**

**-మద్యం మాఫియా దాహానికి పేద,మధ్యతరగతి కుటుంబాలు బలి**

**-కిరాణ, కూరగాయాల దుకాణాల్లో**

**యదెచ్చగా బెల్టుషాపుల నిర్వహణ**

బయ్యారం,ఆగష్టు19,ప్రభాతవార్త

తెలంగాణ ప్రభ ుత్వం బెల్టుషాపులను రద్దు చేయాలని ఒ ప్రక్క కసరత్తు ప్రారం భించింది. బయ్యారం మండలంలో 29 గ్రామ పంచాయతీల్లో 64 గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాల్లో వందల సంఖ్యలో కిరాణ దుకాణాలు, బడ్డికోట్లు, కూరగాయాల దుకాణం, రహదారుల వెంట అనుమతి లేకుండా వైన్‌షాపుల నిర్వహకుల సిండికేట్ వ్యాపారం యదేచ్ఛగా బెల్టుషాపులకు మద్యం తరలిస్తూ సిసాకు రూ.20నుండి 60వరకు వసూలు చేస్తూ వినియోగదారుల జేబుకు చిల్లుపెడుతూ యదెచ్చగా వ్యాపారం కొనసాగిస్తున్నారు. దీంతో గ్రామాల్లో నేర ప్రవృత్తి పెరిగి కుటుంబాలు చిద్రం అయిపోతున్నాయి. ఇంతా జరుగుతున్నా సిండికేట్ వైప్‌షాపులపై ఎలంటి చర్యలు తీసుకోకపోవడంతో గ్రామాల్లో మహిళలు జాగృత పరిచే నాయకులు లేక కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటికైనా మహిళలు, మహిళా సంఘాలు జాగృతపడి సిండికేట్ మద్యం షాపుల నుండి బెల్టుషాపులకు మద్యాన్ని అడ్డగించి గ్రామాలను బెల్టుషాపు రహిత గ్రామాలుగా తీర్చిదిద్దినప్పుడే గాంధిజి కలలు కన్న గ్రామస్వరాజ్యం నిలబడుతుందని పలువురు చర్చించుకుంటున్నారు.

## అనుబంధాల పండుగ రాఖీ



కొత్తగూడెం టౌన్, ఆగస్టు 19 - (ప్రభాతవార్త):

భారతీయ సంస్కృతిలో రాకీ పండుగకు విశిష్టమైన స్థానం ఉందని, అనుబంధాల పండుగగా రాకీ పండుగను జరుపుకోవడం మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోందని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా పేర్కొన్నారు. భారత జాతీయ మహిళా సమాఖ్య అంగన్‌వాడీ వర్కర్స్, మధ్యాహ్న భోజన వర్కర్ల యూనియన్ జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం శేషగిరిభవన్‌లో రాఖీ పండుగను ఘనంగా నిర్వహించారు. సాబీర్‌పాషాతో పాటు పార్టీ నాయకులకు మహిళా నాయకురాళ్లు రాఖీలు కట్టి స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా సాబీర్‌పాషా మాట్లాడుతూ... శ్రావణమాసంలో వచ్చే విశిష్టమైన పండుగ రాఖీ పండుగని అన్నారు. ఈ పండుగ కోసం తోబుట్టువులంతా ఏడాదంత ఎదురుచూస్తుంటారని, విధి నిర్వహణలో ఎంత దూరం ఉన్నప్పటికీ కుటుంబ సభ్యులందరినీ ఒక్కటి చేసి కుటుంబ బాంధవ్యాన్ని బంధుత్వాన్ని గుర్తు చేస్తుందన్నారు. తనకు రాకీ కట్టిన మహిళా సమాఖ్య నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రత్నకుమారి, గోనె మణి, విజయలక్ష్మీ, కంచర్ల జమలయ్య, ఫహీంలు పాల్గొన్నారు.

## నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

కొత్తగూడెం, ఆగస్టు 19 - (ప్రభాతవార్త):



జిల్లాలో మంగళవారం రాష్ట్ర రెవెన్యూశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించనున్నారు. ఉదయం 11.30 గంటలకు ములకలపల్లి మండలం మంగపేట గ్రామంలో పీహెచ్‌సీని, అశ్వారావుపేట మండలం నారాయణపురం, వినాయకపురం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన పంచాయతీ కార్యాలయ భవనాలను ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం మూడు గంటలకు అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధిపై జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించనున్నారు.

## రాఖీ కట్టిన కాపు సీతాలక్ష్మీని ఆశీర్వదించిన కౌన్సిలర్లు



కొత్తగూడెం టౌన్, ఆగస్టు 19 - (ప్రభాతవార్త):

జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ కార్యాలయంలో రాఖీ సంబురాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కౌన్సిలర్లు, నాయకులందరికీ రాఖీ కట్టి స్వీట్లు తినిపించడం జరిగింది. అనంతరం వారి వద్ద నుంచి చైర్‌పర్సన్ సీతాలక్ష్మీ ఆశీర్వాదం



అందుకున్నారు. మాట్లాడుతూ... అందరూ కలిసి అక్షింతలు వేసి ఆశీర్వదించారని, మీ ఆశీర్వాదంతో నేను సుఖసంతోషాలతో ఉంటానని, మీ అండ ఎల్లప్పుడూ ఉండాలన్నారు. గత నాలుగేళ్లగా తాను కౌన్సిలర్లు, నాయకులకు రాఖీలు కట్టి తన సోదరీభావాన్ని చాటుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో వేల్పుల దామోదర్, పరమేష్ యాదవ్, ప్రసాద్‌బాబు, విజయ్‌కుమార్, వేణుగోపాల్, అనీల్, సత్యనారాయణ చారి, నాయకులు పాల్గొన్నారు.

## రుణమాఫీ కోసం ప్రత్యేక గ్రీవెన్స్ సెల్: ఏవో రాకేష్

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 19 - (ప్రభాతవార్త):



రైతు రుణమాఫీ 2024 సంబంధించి మూడు విడతల్లో రైతులకు చెందిన రుణమాఫీ ఖాతాల్లో నిధులు జమ అయ్యాయని, కొన్ని సాంకేతిక కారణాలతో బ్యాంకు ఖాతాలు సరిగా లేనివి, కుటుంబ నిర్ధారణ జరగనివి ఖాతాలు ఆధార్ నంబర్లు తప్పులున్నవి, పాస్‌బుక్ నంబర్లు లేనివి రుణ ఖాతాల్లో నిధులు జమకాలేదన్నారు. ఈ రైతులకు చెందిన విజ్ఞప్తులను ఫిర్యాదులను స్వీకరించడానికి మండల వ్యవసాయ కార్యాలయంలో ఏవో రాకేష్ అధ్యక్షతన ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశారు. మంగళవారం నుంచి రైతులు విజ్ఞప్తులు, ఫిర్యాదులను అందజేయవచ్చని తెలిపారు. 12.12..2018 నుంచి 9.12.2023వరకు రుణం పొందని ప్రతీ రైతుకు రుణమాఫీ వర్తిస్తుందని అన్నారు.

## రుణమాఫీపై బీఆర్ఎస్ గ్లోబల్ ప్రచారాన్ని తిప్పికొట్టాలి: కొత్వాల



పాల్వంచ టౌన్, ఆగస్టు 19 - (ప్రభాతవార్త):

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 2 లక్షల ఒకే దఫా రుణమాఫీని ఇటీవల ప్రజలచే తిరస్కరించబడి, అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీ ప్రజలచే ఎన్నుకోబడిన కాంగ్రెస్ ప్రభుత్వంపై చేస్తున్న దుష్ప్రచారాన్ని, గ్లోబెల్స్ ప్రచారాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు తిప్పికొట్టాలని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని అయ్యప్పనగర్‌లో ఉన్న మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. గత ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం మూడు అంచెల రుణమాఫీ పథకాన్ని చేపట్టిందని అన్నారు. పట్టాదారు పాస్ పుస్తకం కలిగి ఉండాలనే నిబంధన విధిగా పెట్టిందన్నారు. కుటుంబ సభ్యుల నిర్ధారణ కోసం రేషన్ కార్డు, రుణం రూ.2 లక్షలు దాటితే రైతులు అట్టి పైకం కట్టి నిబంధనలకు అనుగుణంగా ఉన్న ప్రతీ ఒక్కరికీ రుణమాఫీ వర్తింపజేసిందన్నారు. వాస్తవాలు ఇలా ఉండగా బీఆర్ఎస్ నాయకులు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని కొత్వాల అన్నారు. 22 వేల ఖాతాలకు సంబంధించిన నిధులు రిటర్న్ అయ్యాయని, 8 వేల ఖాతాలు క్లియర్ చేసి 44 కోట్లు ప్రభుత్వం చెల్లించిందన్నారు. ఎవరికైనా సాంకేతికపరంగా రాకపోతే ఫిర్యాదుల విభాగం ఏర్పాటు చేసి అర్హత కలిగిన ప్రతీ రైతు కుటుంబానికి రుణమాఫీ వర్తింపజేశారని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కందుకూరి రాము, కాపర్తి వెంకటాచారీ, దారా చిరంజీవి, పైడిపల్లి మహేష్, వాసుమల్ల సుందర్, ఉండేటి శాంతివర్ధన్, తేజ పాల్గొన్నారు.

## వైద్యఆరోగ్యశాఖ అనుమతులు లేకుండా వైద్యం చేస్తే కఠిన చర్యలు

పాల్వంచ, ఆగస్టు 19 - (ప్రభాతవార్త):



వైద్య ఆరోగ్యశాఖ అనుమతులు లేకుండా వైద్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డీఎంహెచ్‌వో భాస్కర్‌నాయక్ హెచ్చరించారు. పాల్వంచ పట్టణంలోని విజయసాయి హాస్పిటల్, గణేష్ నర్సింగ్ హోమ్, సత్య దయాగ్నస్టిక్, కావ్య దయాగ్నస్టిక్, పలు ప్రైవేట్ ఆస్పత్రులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేవారు. ప్రైవేట్ ఆస్పత్రులు, రక్త పరీక్షా కేంద్రాలు అలాగే స్కానింగ్ సెంటర్లు తప్పనిసరిగా వైద్య ఆరోగ్యశాఖ అనుమతులు పొందాలని, స్కానింగ్ సెంటర్లలో గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమని అలాంటివి తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. స్కానింగ్ సెంటర్లు, ఆస్పత్రుల్లో డాక్టర్లు మాత్రమే స్కానింగ్ చేయాలని అన్నారు. డెంగ్యూ వ్యాధిగ్రస్తులకు వివరాలను తమకు అందించాలన్నారు. ఆయన వెంట డిప్యూటీ డెమో ఫైజ్ మొహియుద్దీన్, పీవో డాక్టర్ బాలాజీ నాయక్‌లు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## విశ్రాంత ఉద్యోగి మృతికి నివాళి



కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు19 - (ప్రభాతవార్త):

విశ్రాంత ఉద్యోగి మృతికి నివాళ్లు అర్పించారు. సింగరేణి సివిల్ విభాగంలో జూనియర్ సివిల్ ఇంజినీరుగా సేవలందించిన సుజాత ఆదివారం హైదరాబాద్‌లోని వారి నివాసంలో అనారోగ్యంతో మృతిచెందారు. సోమవారం జీఎం సివిల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగి మృతి పట్ల జీఎం సివిల్ టి.సూర్యానారాయణ, పి.రాజశేఖర్, కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది సంతాపాన్ని వ్యక్తం చేసి, నివాళ్లు అర్పించారు.

## ఘనంగా రాఖీ పర్వదినం

చంద్రుగొండ, ఆగస్టు 19 - (ప్రభాతవార్త):



మండలంలోని అన్ని గ్రామాల్లో రాకీ పర్వదినాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సోదరులకు రాఖీలు కట్టేందుకు వారి అక్కా చెల్లెళ్లు రావడంతో పల్లెలకు ఎంతో నిండుదనం వచ్చింది. ఎప్పుడో వివాహం అయి అత్తమామల ఇళ్లకు వెళ్లిన ఆడపడుచులు రాఖీలు కట్టేందుకు వచ్చారు. రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించి సోదరుల ఆశీర్వాదం పొందిన ఆడపడుచులు వారి ఆనందానికి అవధులు లేవు. సోదరులు ఇచ్చే చిరుకానుకలతో వారు ఎంతో సంతృప్తి పొందారు. అన్నా చెల్లెళ్ల ప్రతీకకు ఈ పర్వదినం ఎంతో ప్రసిద్ది చెందిందని పలువురు చెప్పుకుంటున్నారు. రాఖీ దుకాణాలు, మిఠాయి దుకాణాలు ఎంతో కళకళలాడాయి.

## ఫోటో, వీడియో గ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో వేడుకలు



చంద్రుగొండ, ఆగస్టు 19 - (ప్రభాతవార్త):

చంద్రుగొండ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల సంఘం ఆవిర్భావ వేడుకలు సోమవారం జరిగాయి. ఎస్సై గంజి స్వప్న పాల్గొనగని కేక్ కట్ చేశారు. అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మండల అధ్యక్షుడు గుర్రం సురేష్‌బాబు మాట్లాడుతూ... ఎస్సై స్వప్నకు తమ సంఘం సభ్యులు వాహనాలపై శుభకార్యాలకు వెళ్లే క్రమంలో పోలీసులు వాహనాలను ఆపి ఇబ్బందులకు గురి చేయకుండా తమ సంఘం ఐడీ కార్డు ఉంటే స్థానిక ఫోటోగ్రాఫర్‌గా గుర్తించి తమ సభ్యులను ప్రోగ్రాంకు సకాలంలో పంపించేందుకు అవకాశం కల్పించాల్సిందిగా కోరారు. అందుకు ఎస్సై ప్రముఖంగా అంగీకరించారు. అందుకు సంఘం తరపున ఎస్సైకు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం ఫోటోగ్రాఫర్ల కుటుంబాలకు సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని, బ్యాంకులు సబ్సిడీ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ హనుమ, బండ్ల నాగరాజు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేసిన రేవంత్‌రెడ్డి తక్షణమే సీఎం పదవికి రాజీనామా చేయాలి: కిలారు

**- ఇచ్చిన హామీలన్నీ నీటిమూటలేనా...**
**- అసంపూర్తిగానే రుణమాఫీ జరిగింది**
**- నిలదీసి మాట్లాడితే దాడులు చేస్తారా...**



*పాల్వంచ టౌన్, - ప్రభాతవార్త:*
రైతులను మోసం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి తక్షణమే తన సీఎం పదవికి రాజీనామా చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కిలారు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. పల్వంచలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేస్తానన్నటువంటి రెండు లక్షల రుణమాఫీని పూర్తిగా చేయాలని, కొంత మందికి మాత్రమే రుణమాఫీ చేయడం జరిగిందని, తక్షణమే ఈ ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీని ప్రతీ రైతుకు వర్తించేలా చర్యలు తీసుకొని అందరికీ రుణమాఫీ చేయాలని అన్నారు. అనంతరం సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్ పటేల్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలు, 420 హామీల్లో ఒకటైనటువంటి రైతులకు రెండు లక్షల రుణమాఫీ అధికారంలోకి రాకముందు డిసెంబర్ 9వ తేదీనే రుణమాఫీ చేస్తానని గద్దెనెక్కి ఆ తర్వాత మాటమార్చి ఆగస్టు 15 లోగా రాష్ట్రంలోని రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేస్తానని ఎక్కడికి వెళితే అక్కడ ఉన్నటువంటి దేవుళ్లపై ప్రమాణాలు చేస్తూ కనీసం సగం మంది రైతులకు కూడా రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేసినటువంటి సీఎం రేవంత్‌రెడ్డి తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని అన్నారు. ఆగస్టు 15వ తేదీకి రెండు లక్షల రుణమాఫీ సంపూర్ణంగా జరిగిందని సీఎం, ఆయన అనుచర మంత్రులు ప్రగల్భాలు పలుకుతున్నారని తెలంగాణ రాష్ట్రంలో ఏ గ్రామంలో సంపూర్ణంగా రెండు లక్షల రుణమాఫీ జరిగిందో చూపించాలని, అందుకు తమ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఎక్కడికి రావడానికైనా సిద్ధంగా ఉన్నామన్నారు. రెండు లక్షల రుణమాఫీ రైతులకు సంపూర్ణంగా జరగలేదని అనడానికి పాల్వంచ సొసైటీలో ఉన్నటువంటి రైతుల జాబితాను పరిశీలిస్తే తెలుస్తుందని, ఈ సొసైటీలో రెండు లక్షల రుణమాఫీకి 1832 మంది రైతులు అర్హులని జాబితా పంపించగా మొదటి విడత లక్ష రూపాయల జాబితాలో 436 మంది రైతులకు రుణమాఫీ రాగా, రెండో విడత 1.50 లక్షలు జాబితాలో 94 మంది, మూడో విడతలో రూ.2 లోలు జాబితాలో 61 మంది రైతులకు రుణమాఫీ వచ్చిందని అన్నారు. మొత్తం 1832 మంది అయితే కేవలం 591 మందికి మాత్రమే రుణమాఫీ వచ్చిందని, మిగిలిన 1241 మంది రైతులకు రుణమాఫీ ఎందుకు చేయలేదో చెప్పాలని, సొసైటీలో ఉన్న 1832 మంది రైతుల్లో 32 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసి 68 శాతం మంది రైతులకు రుణమాఫీ చేయకుండా ఉన్నటువంటి విషయాన్ని పరిశీలిస్తే రాష్ట్రం మొత్తం కూడా రుణమాఫీ విషయంలో ఈ విధంగానే ఉందని అర్ధమవుతుందని, రాష్ట్రంలో ఏ గ్రామంలో సంపూర్ణంగా రుణమాఫీ జరిగిందో తెలపాలని సీఎం ఆయన సహచర మంత్రులను అడుగుతన్నామని, ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఏమయ్యాయని, మహిళలకు ఇస్తానన్న 2500 ఏమయ్యాయని, రైతు భరోసా రూ.15 వేలు ఎక్కడికి పోయిందని అన్నారు. అనంతరం బీఆర్ఎస్ పట్టణ అద్యక్షుడు మంతపురి రాజుగౌడ్ మాట్లాడుతూ.... ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినట్లుగా రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ ఖచ్చితంగా చేయాలని కొంత మందికి మాత్రమే రుణమాఫీ చేసి మిగిలిన వారికి చేయకపోవడం రైతులను మోసం చేయడమేనని అన్నారు. తక్షణమే రుణమాఫీ కానీ రైతులందరికీ రుణమాఫీ చేయాలని , రైతు రుణమాఫీ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ రాష్ట్రంలోని ఏ గ్రామానికైనా వెళ్దామని, ఎక్కడ సంపూర్ణంగా రుణమాఫీ జరిగిందో చూపించాలని విసిరిన సవాల్‌కు సీఎం స్వీకరించకపోవడంలోనే అర్ధమవుతుందని అన్నారు. రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ మాట తప్పిందని, మొన్న రాత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు కానయంపు కార్యాలయంపై కాంగ్రెస్ మూకలు దాడి చేయడం మంచి పద్దతి కాదని అన్నారు. ఈ సమావేశంలో బట్టు మంజుల, జూపల్లి దుర్గాప్రసాద్, కాలేరు సింధు తపస్వీ, పత్తిపాటి శ్రీనివాసరావు, వాడపల్లి మహేష్, కంచర్ల రామారావు, వల్లపిన్ని వెంకటేశ్వర్లు, తోట లోహిత్‌సాయి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో కోట్లలో అవినీతి...

**- అందుకు బాధ్యులనైన వారిని వెంటనే శిక్షించాలి**
**- విలేఖరుల సమావేశంలో టీడీపీ నేత కనగాల అనంతరాములు**



*పాల్వంచ టౌన్, ఆగస్టు 19 - ప్రభాతవార్త:*
పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో గత ఎనిమిది, తొమ్మిది సంవత్సరాలుగా జరిగిన అవినీతి కోట్లల్లో ఉందని, అందుకు బాధ్యులు పాత కమిషనర్, డీఈ, ఏఈల కనుసన్నల్లోనే జరిగిన అవినీతి కోట్లలోనే ఉందని అనడానికి నా దగ్గర కొంత సమాచారం ఆధారాలు ఉన్నాయి. దీని మీద స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు పూర్తి ఆధారాలతో ఒక నివేదిక ఇస్తున్నామని టీడీపీ నేత కనగాల అనంతరాములు అన్నారు. పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పూర్తి ఆధారాలతో ఎమ్మెల్యే అనుమతితో మున్సిపల్ శాఖ మంత్రిని కూడా కలవనున్నామని, పాల్వంచలో హరితహారం కింద కమిషనర్, ఏఈ, డీఈల బినామీ కాంట్రాక్టర్లని ఒకరిని సృష్టించి 30 వేల మొక్కలు కూడా నాటిన దాఖలాలు లేవని, కానీ లక్షల మొక్కలు నాటినట్లు రికార్డుల్లో చూపించి బిల్లులు పెట్టుకోవడం జరిగిందన్నారు. అలాగే జలగం వెంకట్రావ్, వనమా వెంకటేశ్వరరావులు అధికార కాలంలో ప్రజల అవసరాలను గుర్తించి రోడ్లు డ్రైనేజీలు పెట్టకుండా కమీషన్లు ఎవరిస్తే వారికి వారు ఎక్కడ కోరుకుంటే అక్కడ రోడ్లు, డ్రైన్లు పెట్టకుండా కమీషన్లు ఎవరిస్తే వారికి వారు ఎక్కడ కోరుకుంటే అక్కడ రోడ్లు, డ్రైన్లు తదితర సివిల్ వర్కులలో విచ్చలవిడిగా రికార్డులు చేసి కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిన దాఖలాలు, ఆధారాలు కొన్ని ఉన్నాయని, వెంకట్రావ్ అప్పుడు కమిషన్ ఇచ్చిన కాంట్రాక్టర్లు ఎవరు వారిదే హవా నడిచిందని, మళ్లీ అధికార మార్పిడి ఎమ్మెల్యే మారిన తర్వాత వనమా వెంకటేశ్వరరావు ఎమ్మెల్యే గెలిచిన తర్వాత అదే కాంట్రాక్టర్లు మళ్లీ వనమా వెంబడి చేరి వాళ్ల పర్సెంటేజ్ ఇచ్చి వాల్లు ఇస్తాను రాజ్యాంగ రికార్డు చేయించుకున్నారు. ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వస్తే ఇదే కాంట్రాక్టులు ఆ రాజకీయ పార్టీలు ప్రముఖులు అయిపోతతున్నారు. వర్కులలో దీని పూర్తి బాధ్యత కమిషనర్, మురళి, రాజేష్‌లది బాధ్యత అన్నారు. ఏఈతో సహా పై విషయాలు మీద పూర్తి సమాచారంతోటి విచారణ జరిపించి కలెక్టర్ కూడా దీనిపై స్పందించాలని కోరారు. 2019-20లో లక్ష మొక్కలు, 2020-21లో లక్ష మొక్కలు ఇళ్లలోకి ఇచ్చినవి కాంట్రాక్టర్ సుధాకర్ చేశారు. అన్ని పూల మొక్కలు, పండ్ల మొక్కలు ఇచ్చాడు. 2020-21లో నూకల రంగారావు 2 లక్షల మొక్కలు అవెన్యూ, 2020-21లో పొనిశెట్టి వెంకటేశ్వర్లు లక్ష మొక్కలు, 2021-22లో కొండలరావు 3 లక్షల మొక్కలు ఇవి నర్సరీ లెక్క. 2021-22లో అవెన్యూ కొనుక్కొచ్చి వేసేందుకు 2 లక్షల మొక్కలు కొండలరావు. కొండలరావుకి ఇచ్చిన కాంట్రాక్టులో ముఖ్యంగా సగం కూడా చేయలేదు. 2022లో నర్సరీలో మొక్కలు కాక 20 వేల మొక్కలు ములుగు ఫారెస్టు నుంచి చందనం మొక్కలు కొనుక్కొచ్చి ఇంటికి రెండు మొక్కలు మాత్రమే ఇచ్చారు. ఇవ్వాల్సినవి ఇంటికి ఆరు మొక్కలు అన్నారు. ఈ సమావేశంలో బీసీ సెల్ రాష్ట్ర నాయకుడు బత్తిని దుర్గారావు, చంద్ర రవి, జరపన సాంబశివరావు, సొసైటీ డైరెక్టర్ గంగవరపు సుధాకర్, పాల్ తదితరులు పాల్గొన్నారు.




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ

## అనుబోస్ ప్రాంగణంలో ఆత్మీయ కలయిక





*పాల్వంచ, ఆగస్టు 19 - ప్రభాతవార్త:*
స్థానిక పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజీలో 2009-13బ్యాచ్‌కు చెందిన ఈసీఈ డిపార్ట్‌మెంట్ విద్యార్థులు ఈ నెల 18వ తేదీన ఆదివారం నాడు కళాశాల ప్రాంగణంలో ఆత్మీయ కలయికను నిర్వహించారు. దాదాపు 50 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ఇన్ని సంవత్సరాల తర్వాత నాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు. ఇందులో కొంతమంది ఉద్యోగాలలో స్థిరపడగా, మరికొంత మంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువులను, తోటి మిత్రులను ఆత్మీయంగా పలకరించి యోగా క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గురువులను శాలువా, మెమోంటోలతో సన్మానించారు. నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆట పాటలతో మనోభావాలను పంచుకుంటూ కళాశాల జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ అలా అలా సాగిపోయిన ఈ కార్యక్రమం ఆనందంగా గడిచిపోయింది. మనం చదువుకున్న కళాశాలకు మనవంతుగా ఏదో ఒకటి సహాయం అందించాలనే ఆలోచనతో వెనుదిరిగారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వేణుగోపాల్, కళాశాల సెక్రటరీ భరత్‌కృష్ణ, డీన్ అవని, ప్రిన్సిపాల్ ఎన్‌వీ సుబ్బారావు, వైస్ ప్రిన్సిపాల్ జి.వెంకన్న, వివిధ విభాగాదిపతులు, అధ్యాపకులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అత్యాచార నింధితులను కఠినంగా శిక్షించాలి




*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 19 - ప్రభాతవార్త:*
కలకత్తా ఆర్జికార్ మెడికల్ కాలేజీలో శిక్షణలో ఉన్నవైద్యురాలిపై అత్యాచారం చేసి హత్యచేసిన నింధితులను కఠినంగా శిక్షించాలని, నింధిలుకు విదించే శిక్ష మహిళల్లో దేశ న్యాయ చట్టాల పట్ల, పాలకుల పట్ల నమ్మకాన్ని కలిగించే విధంగా ఉండాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాసా అన్నారు. కలకత్తా ఘటనను నిరసిస్తూ నింధితులను సీపీఐ రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమాల్లో సోమవారం జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ నుంచి ర్యాలీ చేశారు. బస్టాండ్ సెంటర్‌లో మానవహారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విధి నిర్వహణలో ఉన్న వైద్యురాలిపై జరిగిన అత్యాచారం, హత్య సభ్య సమాచారం తలదించుకునేలా ఉందని, ఇది అమానవీయ సంఘటన అని అన్నారు. ఈ కార్యక్రరమంలో దుర్గరావి వెంకన్న, సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, గుండెపిన్ని వెంకటేశ్వర్లు, ఫహీం, రత్నకుమారి, పోలమూరి శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, యూసుఫ్, కౌన్సిలర్‌లు ధర్మరాజు, బోయిన విజయ్‌కుమార్, సత్యనారాయణ చారీ, నూనావత్ గోవిందు, జహీర్, గోనె మణి, నేరెళ్ల రమేష్, ఖయూంలు పాల్గొన్నారు.



# సభ్యత్వ నమోదులో కాటారం మొదటి స్థానంలో నిలవాలి

**-అధిక సభ్యత్వాలతో అధిక మెజారిటీతో గెలిపివ్వాలి**

**-కాటారం మండలకేంద్రంలో యూత్ కాంగ్రెస్ సభ్యత్వం ప్రారంభం**

*కాటారం, ఆగస్టు 19, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో భాగంగా సోమవారం కాటారం మండలకేంద్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ , యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్ష అభ్యర్థి చీమల సందీప్‌లు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో వారి ప్యానెల్ అభ్యర్థులను బరిలో నిలిపారన్నారు. కావున మండలంలోని ప్రతి గ్రామంలో అధిక సంఖ్యలో సభ్యత్వాలు నమోదు చేసి అధిక మెజారిటీతో గెలుపొందేలా సభ్యత్వాలు నమోదు చేయాలని కోరారు. అలాగే మంథని నియోజకవర్గంలోనే కాటారం మండలం సభ్యత్వ నమోదులో మొదటి స్థానంలో నిలిచేలా ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్త కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు జియ్యరి మల్లేష్, ఆత్మకూరి కుమార్, గద్దం కొమురయ్య, చిలువేరు రూపేష్, బొడ్డు రాజశేఖర్, జియ్యరి బాపు, సిరిసిల్ల సుమన్, బొడ్డు రామకృష్ణతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ అనురాగాలకు ప్రతీక రక్షాబంధన్

**-మండలంలో ఘనంగా రాఖీ వేడుకలు**

*చిట్యాల, ఆగస్టు 19, ప్రభాతవార్త :*



అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతికగా నిలిచిన రక్షాబంధనన వేడుకలు మండలంలో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అన్నా చెల్లెళ్లు, అక్క తమ్ముళ్లు సుదూర ప్రాంతాల నుండి శ్రమకోర్చి రాఖీలు కట్టి తమ సోదరభావాన్ని చాటుకుని ఆనందోత్సహాలతో తేలియాడారు. ఆత్మీయ అనురాగాల మధ్య సాగిన రక్షాబంధన్ వేడుకలు ప్రతి కుటుంబంలో ఆకట్టుకున్నాయి. పండగ నేపథ్యంలో ఆర్టీసీ బస్సులు మహిళలతో కిక్కిరిసిపోయాయి.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

*మహముత్తారం, ఆగస్టు 19, ప్రభాతవార్త*



185వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ శాతావాహన ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ మహముత్తారం మండలం సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం కెమెరా సృష్టికర్త లూయిస్ జూకస్ మండే డాగూరే చిత్రపటానికి పూలమాల వేసి కెమెరాలకు పూజలు జరిపించారు. అనంతరం మిఠాయిలు పంచుకొని, ఫోటోగ్రఫీ గొప్పతనాన్ని అలాగే ఫోటో ఒక జ్ఞాపకం, తరాలు మారిన ఫోటో శాశ్వతము మనిషి అశాశ్వతము అని డాగూరే కృషి సేవలను స్మరించుకోవడం జరిగింది. అలాగే నిరుపేద వృద్ధుడు అయిన మల్లయ్యకి నూతన వస్త్రాలు అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు ఎండి గులాం పాషా, ఉపాధ్యక్షులు తాళ్లపల్లి సుధాకర్, ప్రధానకార్యదర్శి బౌతు రాజ్‌కుమార్, కోశాధికారి మహమ్మద్ సాజు, ఎండి మహబూబ్ పాషా, గజ్జల నరేష్, తాళ్లపల్లి నాగరాజు, బంధం శివకుమార్, మహిళ ఫోటోగ్రాఫర్ మహమ్మద్ అజిమ పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలు

*మొగుళ్లపల్లి, ఆగస్టు 19, ప్రభాతవార్త*

మొగుళ్లపల్లి మండలకేంద్రంలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలను కొండా యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి తీపి పంపకాలు చేసుకొని వృద్ధులకు పండ్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో కొండా యువసేన మండల అధ్యక్షుడు వేముల కిరణ్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ పాల్గొన్నారు.



# రేగొండలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

*రేగొండ, ఆగస్టు 19, ప్రభాతవార్త*



సోదరసోదరీమణుల మధ్య ప్రేమ, అప్యాయతలకు చిహ్నంగా నిలిచే రాఖీ పండుగను మండలంలో ప్రజలంతా సోమవారం ఆనందోత్సహాల మధ్య వైభవంగా జరుపుకున్నారు. ప్రతి ఇంట్లో సోదరిమణులు తమ సోదరులకు రాఖీలు కట్టి అప్యాయతను చాటారు. యువతులు, మహిళల సందడితో ఇండ్లలో పండుగ వాతావరణం నెలకొంది. అక్కచెల్లెలు వారి అన్న తమ్ముళ్లకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆడపడుచులకు అండగా, రక్షణగా ఉండాలని అన్న తమ్ముళ్లను కోరారు. మండలంలోని వివిధ పార్టీలకు సంబంధించిన నాయకులు తమ ఇండ్లలో రాఖీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సందీప్ కుమార్‌కు మహిళా పోలీసులు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలో నుండి తర ప్రాంతాలకు వెళ్లేందుకు మహిళలు రేగొండ పోలీస్‌స్టేషన్ వద్ద ఉన్న బస్‌స్టాప్ సమీపంలో బస్సుల కోసం బారులు తీరారు. అక్కడే కొంతమంది వ్యాపారులు ఏర్పాటు చేసిన రాఖీ షాపులలో రాఖీలు కొనేందుకు మహిళలు ఉత్సాహం చూపారు.

# నువ్వు నన్ను పోషించు..నేను నిన్ను రక్షిస్తా

**-చెట్లకు రాఖీ కట్టి సందేశాన్నిచ్చినా చిన్నారి అనన్య యాదవ్**

*రేగొండ, ఆగస్టు 19, ప్రభాతవార్త*



సోదర భావాన్ని పెంపొందించే రాఖీ పండుగ రోజున తమకు రక్షణగా నిలువాలని సోదరులకు రాఖీ కట్టి దీవెనలు ఆశీర్వాదాలు తీసుకోవడం ఆనవాయితీ. కానీ మానవాళికి రక్షణగా నిలిచి ఆక్సీజన్ అందించే వృక్షాలను కాపాడాలని ఓచిన్నారి చెట్టుకు రాఖీ కట్టి తన సందేశాన్నిచ్చింది. భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ఆక్సీజన్ ఎంతో అవసరం కానీ పెరుగుతున్న జనాలకు సరిపడు చెట్లు పెంచాలని ప్రభుత్వాలు ఎన్ని పథకాలు పెట్టిన కాస్త వెనుకంజలోనే ఉండడం ఒప్పుకోలేని నిజం. ఈతరుణంలో చిన్నారి అనన్య యాదవ్ చెట్టుకు రాఖీ కట్టి భవిష్యత్ తరాలకు చెట్లు ఎంత ఉపయోగకరంగా ఉంటాయో వాటి రక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని మౌనంగా ఇచ్చిన సందేశం ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేసింది.

# మహముత్తారంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

*మహముత్తారం, ఆగస్టు 19, ప్రభాతవార్త*



మహముత్తారం మండలంలో సోమవారం ఘనంగా రక్షాబంధన్ వేడుకలను మండల ప్రజలు నిర్వహించుకున్నారు. అన్న చెల్లెఇ, అక్క తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పౌర్ణమి అని పలువురు తెలియజేశారు. మడంలంలో ప్రతి ఇంట తమ ఆడపడుచులతో సోదరులకు సోదరిమణులు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

# నేడు జిల్లాలో పర్యటించనున్న మంత్రులు

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

నేడు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పలువురు మంత్రులు పర్యటించనున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సోమవారం తెలిపారు. పర్యాటక అభివృద్ధి-అధ్యయనంలో భాగంగా నేడు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూర్య సీతక్క జిల్లాలో పర్యటంచనున్నట్లు తెలిపారు. ఉదయం 10గంటలకు రేగొండ మండలం కొడవటంచ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శనం చేసుకొని ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. 11:15పాండువుల గుట్టను పర్యాటకంగా తీర్చిదిద్దేందుకు చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేయనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 1:15నిమిషాలకు గణపురం చెరువును సందర్శించడంతో పాటు 2:15నిమిషాలకు కోటగుళ్ల(దేవాలయ సుముదాయం)ను సందర్శిస్తారిని తెలిపారు. అనంతరం ములుగు జిల్లా పర్యటనలో పాల్గొనున్నట్లు తెలిపారు.

# నేడు కాటారంకు బంద్ పిలుపు..!

*కాటారం, ఆగస్టు 19, ప్రభాతవార్త*

బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు, హిందు దేవాలయాలను ధ్వంసం చేస్తున్న నేపథ్యంలో నేడు కాటారం మండలం బంద్‌కు సహకరించాలని హిందుత్వ వాదులు సోమవారం ప్రకటనలో పిలుపునిచ్చారు. కాటారం మండలకేంద్రంలోని వ్యాపార వాణిజ్య సముదాయాలు, హోటళ్లు, విద్యాసంస్థలు, మెడికల్ షాప్‌లు, తదితర పలు దుకాణాలు స్వచ్ఛంధంగా బంద్ పాటించాలని విజ్ఞప్తి చేశారు.

# కెటిఆర్‌కు రాఖీ కట్టిన జక్కు శ్రీహర్షిణీ-రాకేష్

*కాటారం, ఆగస్టు 19, ప్రభాతవార్త*

రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే, తెలంగాణ మాజీ ఐటీ మంత్రి కేటిఆర్‌కు సోమవారం



జయశంకర్ భూపాలపల్లి జిల్లా తొలి జడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. భారతీయ సంస్కృతీలో అనుబంధాలకు ప్రథమ ప్రాధాన్యతనిచ్చారని అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్ల అనుబంధానికి రాఖీ పౌర్ణమి నిదర్శనమని వారన్నారు. రాఖీ పండుగ శుభసందర్భంగా తెలంగాణ, మంథని నియోజకవర్గ ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా జంజ్యధారణ కార్యక్రమం



*భూపాలపల్లి, ఆగస్టు19, ప్రభాతవార్త*

భూపా లపల్లి పట్ట ణంలోని సుభాస్‌కాలనీ పద్మశాలీ పరపతి సంఘం ఆద్వ ర్యంలో రాఖీపౌర్ణమి, జంజ్య ధారణ కార్యక్రమంను ఘనంగా నిర్వహిం చుకున్నారు. సుభాస్ కాలనీ రామాలయం ఆవరణలో జరిగిన కార్యక్రమంకు సంఘం అద్యక్షుడు కొండ శ్రీనివాస్ అద్యక్షత వహించగా పలువురు హాజరై జంజ్యధారణ కార్యక్రమంలో పాల్గోన్నారు. ఈ సందర్భంగా మార్కండయ చిత్ర పటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఆలయ పూజారి దెబ్బట వరప్రసాద్ ఆద్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పద్మశాలీ కులస్తులు పవిత్ర జంజ్యధారణ వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి దుబాసి రాజయ్య, గౌరవ అద్యక్షులు గోరంటల విక్రమ్‌సేన, కార్యదర్శి చీకటి తిరుపతి, తదితరులు పాల్గోన్నారు.

# రైతు రుణమాఫీపై మండల స్థాయిలో ప్రజావాణి

**-నేటి నుంచి 30వరకు నిర్వహణ**

**- మండల వ్యవసాయాధికారులకు దరఖాస్తులు ఇవ్వాలి**

**కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు19 - ప్రభాతవార్త:**

రైతు రుణమాఫీపై మండలాలస్థాయిలో ప్రజావాణిలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ తెలిపారు. ఈనెల 20 నుంచి 30వతేదీ వరకు ఉదయం 10.30గంటల నుంచి సాయంత్రం ఐదుగంటల వరకు రైతు వేదికల వద్ద ప్రజావాణి ఉంటుందన్నారు. దీనిలో 12-12-2018 నుంచి ఆగస్టు 15, 2024 వరకు బ్యాంకుల్లో రుణాలు తీసుకొని సాంకేతిక కారణాలతో మాఫీని కొల్పోయిన రైతులు తమ మండలాల్లోని వ్యవసాయ అధికారుల (ఏఓ)కు దరఖాస్తులు అందజేయాలన్నారు. అర్హులైన వారందరికీ రుణామాఫీ చేస్తామని ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రైతులు సమర్పించిన దరఖాస్తులను వ్యవసాయశాఖ పోర్టల్‌లో ఆన్‌లైన్ చేస్తామన్నారు.

| మండలం | వ్యవసాయాధికారి | కార్యక్రమ వేదిక | ఫోన్ నంబరు |
|---|---|---|---|
| అన్నపురెడ్డిపల్లి | జి.అనూష | రైతువేదిక (ఆర్‌వీ), అన్నపురెడ్డిపల్లి | 9553 699 735 |
| అశ్వారావుపేట | పి.శివరామ్‌ప్రసాద్ | ఆర్‌వీ. అశ్వారావుపేట | 7288 894 264 |
| చంద్రుగొండ | జి.వినయ్ | ఆర్‌వీ.చంద్రుగొండ | 7288 894 256 |
| దమ్మపేట | ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి | ఆర్‌వీ.మల్లారం | 7288 894 253 |
| ములకలపల్లి | బి.ఆరుణ్‌బాబు | ఆర్‌వీ.ములకలపల్లి | 7288 894254 |
| భద్రాచలం | సీహెచ్.అనిల్‌కుమార్ | ఆర్‌వీ.భద్రాచలం | 7095 094 399 |
| చర్ల | ఎండీ.ఆఫ్రీద్ | ఆర్‌వీ.చర్ల | 7288 894 264 |
| దుమ్ముగూడెం | కె.నవీన్‌కుమార్ | ఎంపీడీవో కార్యాలయం, లక్ష్మీనగరం | 7288 894 251 |
| చుంచుపల్లి | బి.రాజేశ్వరి | ఆర్‌వీ.చుంచుపల్లి | 7288 894 248 |
| జూలూరుపాడు | జి.దీపక్ ఆనంద్ | ఆర్‌వీ.పడమటి నర్సాపురం | 7288 894 234 |
| కొత్తగూడెం | ఏ.కరుణామయి | ఆర్‌వీ.కొత్తగూడెం | 7288 894 254 |
| లక్ష్మిదేవిపల్లి | పి.రాకేశ్ | ఆర్‌వీ.లక్ష్మిదేవిపల్లి | 9908 456 738 |
| పాల్వంచ | పి.శంభోశంకర్ | ఎంఏవో ఆఫీస్ | 7288 894 250 |
| సుజాతనగర్ | జి.నర్మద | ఆర్‌వీ.రాఘవాపురం | 7288 894 242 |
| ఆళ్ళపల్లి | కె.అనిల్‌కుమార్ | ఆర్‌వీ.ఆళ్ళపల్లి | 9701 633 566 |
| అశ్వపురం | డి.సాయి | ఆర్‌వీ.ఆశ్వపురం | 7288 894 258 |
| బూర్గంపాడు | ఆర్.శంకర్ | ఆర్‌వీ.బూర్గంపాడు | 7288 894 257 |
| గుండాల | సీహెచ్.వెంకటరమణ | ఆర్‌వీ.గుండాల | 7288 894 261 |
| కరకగూడెం | ఎన్ఎంసీ చటర్జీ | ఆర్‌వీ.కరకగూడెం | 9010 302 423 |
| మణుగూరు | కె.లక్ష్మన్‌రావు | ఆర్‌వీ.గుట్టమల్లారం | 9490 372 838 |
| పినపాక | ఈ.వెంకటేశ్వర్లు | ఆర్‌వీ.పినపాక | 7288 894 260 |
| టేకులపల్లి | ఎన్.అన్నపూర్ణ | ఎంఏఓ ఆఫీస్ | 7288 894 244 |
| ఇల్లెందు | పి.సతీష్ | ఎంఏవో ఆఫీస్ | 7288 894 243 |

# ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 19 :**

మణుగూరు పట్టణంలో సోమవారం మండల ఫోటోవీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగూరే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. అనంతరం పూలమార్కెట్ సెంటర్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించి అమ్మానాన్న వృద్ధాశ్రమంలో వృద్ధులకు రొట్టెలు, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు వన్నం కృష్ణమోహన్ మాట్లాడుతూ.. జీవితంలో ప్రతిక్ష ణాన్ని ఒక మదురజ్ఞాపకంగా చూపించగలిగేది ఒక్క ఫోటో మాత్రమేనని, గడిచిన కాలాన్ని కళ్ల ఎదుట నిలిపేది ఫోటో అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు, కార్యదర్శి పుసులూరి శ్రీనివా స్, జిల్లా బాధ్యులు జేమ్స్ పాల్గొన్నారు.

**కరకగూడెం,ప్రభాతవార్త:**

పినపాక,కరకగూడెం మండలాల ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో 185 వ ప్రపంచ ఫోటో గ్రాఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.కరకగూడెం మండలం లోని రాళ్లవాగు పెద్దమ్మతల్లి ఆలయం వద్ద ఫో టో గ్రాఫర్స్ మండల అద్యక్షులు సిరిశెట్టి కమ లాకర్ ఆద్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిధులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫోటో గ్రాపర్స్ అసోసియేషన్ జిల్లా అద్యక్షుడు కీసర సుదాకర్‌రెడ్డి రాష్ట్ర కార్యదర్శి గుణగంటి సారయ్యలు హాజరై ఫోటోగ్రాఫీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఫోటో గ్రాఫర్‌గా పనిచేస్తూ మృతి చెందిన ముంజాల ప్రవీణ్‌కుమార్ కుమార్తెల చదువుకోసం రాష్ట్ర అసోసియేషన్ ఆద్వర్యంలో 10వేల రూపాయలు ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందజేశారు.అనంతరం జిల్లా అద్యక్షుడు కీసర సుదాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఫోటోగ్రాఫర్లకు ప్రభుత్వం గుర్తింపు కార్డు మంజూరు చేసి అన్ని విదాలుగా ఆదుకోవాలన్నారు.



## ఆత్మీయ సత్కారం

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 19 :**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీలో వెల్ఫేర్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఎండీ.మదార్‌సాహెబ్ బదిలీపై శ్రీరామ్‌పూర్ ఏరియాకు వెళుతున్న సందర్భంగా సోమవారం సంతోష్‌నగర్ బాలవెలుగు పాఠశాలలో సహ ఉద్యోగులు ఆయనకు ఆత్మీయసత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీకేఓసీ పీవో, సీఎంవోఏఐ రాష్ట్ర అధ్యక్షులు తాళ్లపల్లి లక్ష్మీపతిగౌడ్, సేఫ్టీ ఆఫీసర్ లింగబాబు, వెల్ఫేర్ ఆఫీసర్ ఓంకారిబాపు, యూనియన్ల నాయకులు సిల్వేరు గట్టయ్య, అబ్దుల్ రవూఫ్, నాసర్‌పాష, వి.వెంకటరత్నం, నంబూరి శ్రీనివాస్, షాబుద్దీన్, సారయ్య, అహ్మద్, మంగీలాల్, పాఠశాల నిర్వాహకులు జగన్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# స్మార్ట్‌కిడ్జ్‌లో ఉత్సాహంగా రక్షాబంధన్

**ఖమ్మం, ఆగస్టు 19, ప్రభాతవార్త :**



స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో సోమవారం రక్షాబంధన్ వేడుకలు ఆనందోత్స వాలలో జరిగాయి. సోదర ప్రేమకు ప్రతీకగా నిలిచిన రాఖీ పౌర్ణమి ఉత్సాహాన్ని పాఠశాల చిన్నారులు సంబరంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థినీలు తమ తరగతిలో విద్యార్థులకు రక్షణ కట్టి తమ ఆత్మీయతను చాటుకున్నారు. అబ్బాయిల ముంజేతికి అమ్మాయిలు రాఖీ కట్టి మిఠాయి తినిపించి తన సోదర ప్రేమను చాటి చెప్పారు. రాఖీ పౌర్ణమి వేడుకలలో పాఠశాలలో సంబరాలు వెల్లివిరిసాయి. ఈ సందర్భంగా పాఠశాల కరసస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ అనంతమైన సహోదర ప్రేమకు రక్షాబంధన్ దర్పణంగా నిలుస్తుందని అన్నారు. చిన్నారుల్లో రక్షాబంధన్ విశిష్టతను తెలియజేసేందుకు తమ పాఠశాలలో ఈ వేడుకలను నిర్వహించాము అన్నారు. నైతిక విలువలతో కూడిన విద్యను అందించి మన విద్యార్థుల్లో సోదర భావం పెంపొంది తోటి వారి పట్ల గౌరవం పెరిగి అందరము సమానమనే భావన వెల్లి విరిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపాల్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆత్మీయంగా రక్షాబంధన్

**- ఆనందోత్సవాల నడుమ రాఖీపౌర్ణమి**

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 19 :**





మణుగూరు మం డలంలో రాఖీ పౌర్ణమి పండుగను ప్రజలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. అత్య ంత ఆత్మీయంగా అన్నాచెల్లెల అను బంధానికి ప్రత్యేకమైన రక్షా బంధన్‌ను ఎంతో ఆనందోత్స వాలతో జ రుపుకున్నారు. సు దూరప్రాంతాల నుంచి సోదరిలు వచ్చి సోదరులకు రాఖీలు కట్టి తమ ఆప్యాయత, ప్రేమానురాగాలను తెలిపారు. అన్నలకు చెల్లెల్లు రాఖీలు కట్టి ఆశీస్సులు అందుకున్నారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు హైదరాబాద్‌లో రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి దనసరి సీతక్క, సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

# కోయభాష ఆవశ్యకతపై రైతు వేదిక నందు వర్క్‌షాపు



సారపాక, ప్రభాతవార్త :
సోమవారం కోయబాషలో సాహిత్యం పాత్ర, ముఖ్యంగా బాల సాహిత్యం ఆవశ్యకత గుర్తించి కోయభాషలో బాల సాహిత్యం తయారు అనే అంశంపై బూర్గంపహాడ్ మండలంలోని కోయగూడెం గ్రామంలోని రైతు వేదికనందు ఇండిజినస్ కల్చర్ అండ్ ఎడ్యుకేషన్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ అనే సంస్థ ఆధ్వర్యంలో ఒక రోజు కోయ భాష వర్క్‌షాపును నిర్వహిఒచారు. ఈ సందర్భంగా కోయత్తూర్ బాట వ్యవస్థాపకుడు గంగాదేవి యాదయ్య పాల్గొని మాట్లాడుతూ .. ఆదివాసీ భాషలు అంతరించి పోతున్నాయని, వాటిని పరిరక్షింపుకోవడానికి మొదటి బాలసాహిత్యం తయారు చేయాలని, దానికి కోయ భాష్ కవులు, రచయితలు తయారు కావాల్సిన అవసరం ఉందని అన్నారు. అదేవిధంగా ఐటీసీ పేపర్ మిల్ జనరల్ మేనేజర్ శ్యామ్‌కిరణ్, హెచ్.ఆర్ మేనేజర్ చెంగల్‌రావు మాట్లాడుతూ ... ఇంగ్లీష్, హిందీ భాషలకు మనం ఎంత ప్రాధాన్యత ఇస్తామో, మన కోయ భాషకు కూడా అంతే ప్రాధాన్యత ఇచ్చి, మన ఆచార సాంస్కృతులను కాపాడాలని అన్నారు. ప్రభుత్వం కూడా కోయ భాషలో పుస్తకాలు కొన్ని వాడుతున్నారు. కోయ భాషలో పుకాలు వచ్చిన తరువాత డ్రాప్స్ ఔట్స్ రేట్ తగ్గిందని, చదువులో, ఆట పాటలతో చదువు చెప్పడం వలన వారి విద్యా నాణ్యత ప్రమాణాలు పెరిగాయని, మాతృభాషలో ప్రావీణ్యం గల వారే ఇతర బాషలో,ఇతర సబ్జెక్టులో కూడా బాగా చదువుకున్నారని ఐటిడిఏ ప్రాజెక్ట్ మానిటరింగ్ అధికారి తెల్లం రమణ అన్నారు. అనంతరం కోయత్తూర్ బాట బాష వాలంటీర్ తెల్లం కృష్ణ, మోసం సత్యనారాయణలు తమ కోయ బాల గేయాలతో, కోయత్తూరు బాట పిల్లల బృందంతో వచ్చి వారి సాంస్కృతిక నృత్యాలు, గేయాలు పాడి అలరించారు. అతిథులను ఇండిజినస్ కల్చర్ అండ్ ఎడ్యుకేషన్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ముఖ్య నిర్వాహకుడు పాయం రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాయం వెంకటరత్నం, డోలి కళ బృందం సకినం శ్రీనివాస్, ఆదివాసీ కవయిత్రి బృందం కుంజా నాగలక్ష్మి, పూనెం ఇషాంత్, సాంస్కృతిక కార్యకర్తలు సోడే శ్రీరాములు, మడకం భారతి,సోడె మురళి, పూనం శ్రీను, వాలంటీర్లు, బొర్రా రమేష్, గుండె అంజలి, సోడే సోను పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లరల్, ఖమ్మం రూరల్



## రెజొనెన్స్ శ్రీనగర్‌లో రాఖీ వేడుకలు

ఖమ్మం విద్యా విభాగం, ఆగస్టు 19, ప్రభాతవార్త :
శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ స్కూల్‌లో " రాఖీ పౌర్ణమి" వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ తరతరాలుగా వస్తున్న భారతీయ సాంప్రదాయంలోని పండుగ విశిష్టతను తెలియజేస్తూ రాఖీ (రక్షా) అనగా రక్షణ, బంధన్ అనగా సూత్రం అని అక్కా, చెల్లెలు తమ సోదరులు చేసే ప్రతి మంచి పనిలో విజయాలను సాధించాలని నుదుటన తిలకం దిద్ది చేతికి రక్షాబంధన్ కట్టి హారతి ఇచ్చి, ఆశీర్వాదం తీసుకుంటారని సోదరులు తమ అక్కా, చెల్లెలకు ఎల్లప్పుడు మీకు నేను రక్షణగా ఉంటానని ఆశీర్వదించి, మంచి బహుమతులను అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కొండా కృష్ణవేణి, ప్రిన్సిపాల్, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వజ్ఞలో రక్షాబంధన్ వేడుకలు

ఖమ్మం విద్యా విభాగం, ఆగస్టు 19, ప్రభాతవార్త :



స్థానిక వీడీవోస్ కాలనీలో గల సర్వజ్ఞ పాఠశాల నందు సోమవారం రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలు, విద్యార్థులకు రాఖీలు కట్టించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవనీయులు ఆర్వి నాగేంద్ర కుమార్, నీలిమ పాల్గొని రక్షాబంధన్ ప్రాముఖ్యతను తెలుపుతూ రక్షాబంధన్ సోదరి సోదరులకు బంధానికి నిర్వచనంగా వారి బాధవ్యం కలకాలం నిలవాలని జరుపుకునే పండగ అని అన్నకు చెల్లి అండగా, చెల్లికి అన్న తోడుగా, జీవితాంతం ఉంటామని భరో ఇచ్చే పండగ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, ప్రిన్సిపల్ అరుణ దీప్తి గారు, పవిత్రగారు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.



## విద్యుత్ శాఖ డీఈగా పదోన్నతి పొందిన కే.జీవన్‌కుమార్

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త ::
విద్యుత్ శాఖ భద్రాచలం డివిజనల్ ఇంజనీర్‌గా కే.జీవన్‌కుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్‌గా విధులు నిర్వర్తిస్తు న్న ఆయన పదోన్నతి పొందారు. ఈ శుభతరుణంలో ముందుగా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకుని విద్యుత్ డివిజనల్ కార్యాలయానికి వచ్చి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు, ఉద్యోగులు పుష్పగుచ్ఛాలు అందజేసి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

# భద్రాద్రి రామయ్య సేవలో కలెక్టర్ జితేష్ వీ.పాటిల్



భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని సోమవారం భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ దర్శించుకున్నారు. ఈయనకు దేవస్థాన అధికారులు మర్యాద పూర్వకంగా ఘనస్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం అధికారులు శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమోంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డుప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

# ఏజెన్సీ యువత క్రీడల్లో రాణించాలి

-సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-దుమ్ముగూడెం సీఐ అశోక్‌బాబు



దుమ్ముగూడెం ప్రభాతవార్త:
ఏజెన్సీలోని యువత క్రీడలు, విద్యలో రాణించి తమ తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని దుమ్ముగూడెం సీఐ బీ.అశోక్‌బాబు తెలిపారు. దుమ్ముగూడెం పోలీసుల ఆధ్వర్యంలో ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు వలస గొత్తికోయ గ్రామమైన గద్దమడుగు గ్రామాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో సమావేశమై గ్రామంలో ఉన్న యువతకు వాలీబాల్ కిట్లను, ప్రజలకు సోలార్ దీపాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ ... సంఘ విద్రోహ శక్తులకు ప్రజలు దూరంగా ఉండాలని, ఎటువంటి అవసరం వచ్చినా పోలీసులకు సమాచారం అందించాలని పోలీసు శాఖ ఎల్లప్పుడు ఏజెన్సీలోని ప్రజల అభివృద్ధికి శాంతి భద్రతలు కాపాడడానికి ముందు ఉంటుందని ఆయన గ్రామ ప్రజలకు తెలిపారు. అలాగే సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జ్వరం వచ్చిన వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలి వెళ్ళాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎస్సైలు గణేష్, వెంకటప్పయ్య, పలువురు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా రాఖీ పండగ

బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ

ఖమ్మం, ఆగస్టు 19, ప్రభాతవార్త :



రాఖీ పౌర్ణమి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణకు రాఖీ కడుతున్న వ్యవసాయ శాఖ అధికారి శ్రీమతి సరిత. ఈ సందర్భంగా గల్లా సత్యనాయణ మాట్లాడుతూ అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతీకగా రాఖీ పండగ నిలుస్తుందని అన్నారు.




# రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలి

**-మండలంలో 40శాతం మంది రైతులకే వర్తించిన మాఫీ**

**-కుంటి సాకులతో కాలయాపన చేస్తున్న ప్రభుత్వం**

**-గతంలో వైఎస్సార్ చేసినట్లుగా రైతులందరికి వర్తింపజేయాలి**

*అశ్వాపురం,ఆగస్టు19,ప్రభాతవార్త.*

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేసినట్లుగా రైతు రుణమాఫీ రాష్ట్ర రైతులందరికి వర్తింపజేయాలని మాజీ ఎంపీపీ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లు మల్లారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం ఆయన మొండికుంటలో విలేకరులతో మాట్లాడుతూ కుంటి సాకులతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులందరికి రుణమాఫీ వర్తింపజేయకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు. పంట రుణాలు పొందిన రైతులందరి ఆధార్‌కార్డులు,పట్టాదారు పాసు పుస్తకాలు,బ్యాంకు ఖాతాలు బ్యాంకులలో మరియు ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘాలలో అందుబాటులో వుంటాయని,అప్పులిచ్చిన బ్యాంకుల సొసైటీలను ఆధారంగా చేసుకొని రుణమాఫీ వర్తింపజేయాలి తప్ప వ్యవసాయాధి కారులకు సంబంధమేంటని ప్రశ్నించారు. రాష్ట్రవాప్తంగా రెండులక్షల రూపాయల రైతుల రుణమాఫీ చేయడానికి 40వేల కోట్ల రూపాయలు ఖర్చవుతాయని వరంగల్ రైతు డిక్లరేషన్‌లో స్పష్టంచేసిన ప్రభుత్వం కేవలం 17వేల కోట్ల రూపాయలు



40శాతం మంది రైతుల ఖాతాలో జమచేసి పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీ జరిగినట్లు గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా వుందన్నారు.అందులో సగం నిధులు పంటసాగుకు ముందు తొలకరిలో రైతుబంధుకు ప్రభుత్వం చెల్లించాల్సిన నిధులే వున్నాయని తెలిపారు.ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా రుణమాఫీ పొందని వేలాదిమంది రైతులు ధర్నాలు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారని,ఇప్పటికైనా ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడానికి వ్యసాయాధికారులతో సంబంధంలేకుండా పంటరుణాలిచ్చిన బ్యాంకులు సొసైటీల ద్వారా సంప్రదింపులు జరిపి అప్పులున్న రైతుల ఖాతాలలో రెండు లక్షల రూపాయలు జమ చేయాలని లేకపోతే రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

## సింగరేణి అధికారులకు రాఖీ కట్టిన సేవా మహిళలు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 19 :*



రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకొని సోమవారం సింగరేణి ఎంప్లాయీస్ వైఫ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్‌కు మహిళలు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఏరియా ఇన్‌చార్జి ఎస్వోటూ జీఎం వీరభద్రరావు, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్‌లకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్, సేఫ్టీ ఆఫీసర్ రామారావు, పర్సనల్ ఆఫీసర్లు సింగు శ్రీనివాస్, రామేశ్వరరావు, రాంబాబు, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ నాయకులు వి.కృష్ణంరాజు, వై.రాంగోపాల్, సేవా కార్యదర్శి షేక్ షాకీర బేగం, ఎండీ జమీలాబేగం, సంధ్య, సత్యవతి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 19 :*



మణుగూరు, అశ్వాపురం మండలాల్లోని వృద్ధాశ్రమాల్లో నవీన్‌బాబు ఆధ్వర్యంలో సోమవారం పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. యూత్‌లీడర్ బుద్ధరాజు నవీన్‌బాబు పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులు ఆస్పత్రుల్లో రోగులకు, అమ్మానాన్న, ఆరీఫాఅండ్‌రోష్నీ వృద్ధాశ్రమాల్లో పండ్లు, రొట్టెలు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## అసెంబ్లీ స్పీకర్‌ను కలిసిన ఎమ్మెల్యే పాయం



*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 19 :*

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం హైదరాబాద్‌లోని అసెంబ్లీ వద్ద రాష్ట్ర శాసనసభా స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## బెల్టుషాపులను వెంటనే రద్దు చేయాలి

*బయ్యారం,ఆగస్టు19,ప్రభాతవార్త*

మండలంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టుషాపులను వెంటనే రద్దు చేయాలని పివైఎస్ జిల్లా అధ్యక్షుడు తుడుం వీరభద్రం డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మండలంలో అక్రమంగా బెల్టుషాపుల్లో హోల్‌సెల్ ధరల కంటే అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తూ సొమ్ముచేసుకుంటూ సామాన్యుల జేబులకు చిల్లు వేస్తున్నారని ఆరోపించారు. దీనివల్ల వినియోగదారులు, పేదవారి కుటుంబాలు ఆర్థికంగా చితికిపోవడమే కాక కుటుంబ తగాదాలు, అనారోగ్యాల పాలవుతున్నారని విమర్శించారు. మండలంలో మద్యం మాఫియా నీడిలో అధికారులు పనిచేస్తున్నారని తక్షణమే అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టుషాపులను రద్దు చేయాలని లేనియెడల ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

## రక్షా బంధన్‌తోపాటు వృక్షా బంధన్

*అశ్వాపురం,ఆగస్టు19,ప్రభాతవార్త.*



మండల వ్యాప్తంగా సోమవారం ప్రజలు రక్షాబంధన్ వేడుకలు జరుపుకుంటుండగా మొండికుంట మాజీ సర్పంచ్,ఉపసర్పంచ్‌లు మర్రి మల్లారెడ్డి,మేడవరపు సుధీర్ రక్షాబంధన్‌తో పాటు వృక్షా బంధన్ కార్యక్రమం నిర్వహించారు.కుటుంబసభ్యులతో రక్షా బంధన్ కార్యక్రమం ముగిసిన అనంతరం మొండికుంట పల్లె ప్రకృతివనంలో వున్న రాష్ట్ర వృక్షం జమ్మిచెట్టుకు రాఖీలు కట్టి వృక్షా బంధన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోదరులు ఎంతో ఎత్తుకు ఎదగాలనే కోరుకునే సోదరీమణుల్లాగ వృక్షాలు పెరిగితేనే మానవాళికి మనుగడ అనే సంకల్పంతో వృక్షానికి రాఖీ కట్టినట్లు గ్రామప్రజలు విరివిగా చెట్లు నాటి మానవాళి మనుగడకు తోడ్పాటునందించాలని కోరారు.

## ఖమ్మం జిల్లాకే దక్కిన నీళ్ళు నిధులు నియామకాలు

**-భద్రాద్రి జిల్లాపై ముగ్గురు మంత్రుల సవతితల్లి ప్రేమ**

*అశ్వాపురం,ఆగస్టు19,ప్రభాతవార్త.*



ముగ్గురు మంత్రులు వున్న ఖమ్మం జిల్లాకే నీళ్ళు నిధులు నియామకాలు వర్తిస్తున్నాయని మొండికుంట మాజీ సర్పంచ్ బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం ఆయన మొండికుంటలో విలేకరులతో మాట్లాడుతూ భద్రాద్రికొత్తగూడెం జిల్లాపై సవతితల్లి ప్రేమను కనబరుస్తూ జిల్లాకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు.మండలంలో నిర్మించిన సీతారామ ప్రాజెక్టు ద్వారా స్థానిక ప్రజలకు నియోజకవర్గానికి జిల్లాకు చుక్క నీరు ఇవ్వకుండా ఖమ్మం జిల్లాకు తరలిస్తున్నారన్నారు.రైతు రుణమాఫీ విషయంలో ఖమ్మం జిల్లాలో లక్షమంది రైతులకు రుణమాఫీ వర్తిస్తే భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో సుమారు 52వేల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ వర్తించిందని తెలిపారు.నియమకాలలో,నాలుగు కార్పోరేషన్ చైర్మన్లు ఖమ్మం జిల్లా వాసులకే కేటాయించారని భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు కేటాయించిన ఒక్కటి ములుగు జిల్లాకే వర్తిస్తుందని తెలిపారు.ఇప్పటికైనా ముగ్గురు మంత్రులు వివక్ష విడనాడి ఖమ్మం జిల్లాతో సమానంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు నీళ్ళు నిధులు నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా రాఖి పౌర్ణమి వేడుకలు

**-ప్రజాహృదయం సంస్థ ఆధ్వర్యంలో చెట్లకు రాఖి కట్టి వేడుక నిర్వహణ**

**-హరితమిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న**

*మహబూబాబాద్,ఆగస్టు19,ప్రభాతవార్త*



జిల్లాలో రాఖి పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం రాఖి పౌర్ణమి సందర్భంగా ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో దైద వెంకన్న ఆక్సిజన్ ఇచ్చే చెట్లకు పసుపు,కుంకుమ పెట్టించి మహిళలతో రాఖిలు కట్టించారు. ఈ సందర్భంగా ఎంఎస్పి జాతీయ నాయకులు పీరయ్యతో కలసి వారు మాట్లాడుతూ చెట్లు లేకుంటే మానవ మనుగడ లేదన్నారు. రాబోయే భావితరాల కోసం గత 16సంవత్సరాలుగా పూర్తిస్థాయిలో మొక్కలు నాటి వాటిని వృక్షాలుగా పెంచి వాటివల్ల కలిగే ఉపయోగాలపై ప్రజల్లో చైతన్యపరుస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. నేడు మనం నాటిని మొక్కలు వృక్షాలుగా ఎదిగి భావితరాల వారికి కాలుష్యంలేని ప్రకృతిని అందించినవారం అవుతామన్నారు. గతంలో ఇక్కడ నాటిని మొక్కలకే రాఖి పండుగ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.డి రజియా, కైక, పద్మ, సునిత, యాకమ్మ, సౌమ్య, సరిత, పాషా, కృష్ణవేణి, వెంకన్న, చంద్రశేఖర్, బిక్షపతి, రమ తదితరులు పాల్గొన్నారు.

## క్యాంపు కార్యాలయంలో రాఖి వేడుకలు

*మహబూబాబాద్,ఆగస్టు19,ప్రభాతవార్త*

రాఖి పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాఖి పౌర్ణమిని పురస్కరించుకొని సోమవారం మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్‌కు తన సొదరి రాఖి కట్టి శుభా కాంక్షలు తెలిపి ఆశీర్వాదం అందుకున్నారు. రాఖి పౌర్ణమి సందర్భంగా ప్రతి ఇంట్లో ఆనందాలు వెల్లివిరియాలని, అన్నచెల్లెల్ల అనుబంధం నిండునూరేళ్ల ఆనందకరంగా సాగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.



# సంబురంగా రాఖీ పర్వదినం

ఇల్లెందు , ప్రభాతవార్త:

ఇల్లెందులో రాఖీ పర్వదినం ఎంతో సంబురంగా జరిగింది. సోమవారం రాఖీ పర్వదిన సందర్భంగా చెల్లెల్లు, అక్కలు సోదరులకు రక్షా బంధనాలకట్టి రక్షగా ఉండాలని కోరారు. ఉదయం నుంచే పట్టణమంతా సందడి వాతావరణం నెలకొంది. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే వారితే ప్రయాణప్రాంగణాలు, బస్సులు, ఆటోలు కిటకిటలాడాయి. ఇక రాఖీ



దుఖాణాలు, మిఠాయి దుఖాణాలు సైతం మహిళలతో కలకలలాడాయి. సోదరీమణులు రాఖీలు కట్టిన తర్వాత సోదరులు తమకు ఇష్టమైన బహుమతులను అందజేసి ఆశీర్వచనాలను సైతం తీసుకున్నారు. ఇల్లెందు



ఎమ్మెల్యే సతీమణి లక్ష్మి ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు నివాసానికి చేరుకుని రాఖీని కట్టారు. అదే విధంగా పలువురు కౌన్సిలర్లు సైతం ఛైర్మెన్‌కు రాఖీలను కట్టి శుభాకాంక్షలను తెలియజేశారు. బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు దిండిగాల రాజేందర్‌కు తన సోదరి రాఖీ కట్టి శుభాకాలను తెలియజేశారు.

పురపాలక కార్యాలయంలో రాఖీ వేడుక,,

ఇల్లెందు పురపాలక కార్యాలయంలో రాఖీ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. పురపాలక సంఘంలో వివిధ విభాగాలలో పనిచేస్తున్న మహిళలు ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావుకు



రాఖీలను కట్టి శుభాకాంక్షలను తెలియజేశారు. పురపాలక కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన రాఖీ కార్యక్రమంలో మహిళలు అందరూ పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ రాఖీలు కట్టిన సోదరీమణులందరూ సంతోషంగా ఉండాలని అన్నారు. ఎంతో ఆప్యాయతా అనురాగాలతో రాఖీ కట్టడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. రాఖీ పర్వదినం రక్తసంబంధంతో పాటు ప్రేమానురాగాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. మహిళలు ఎంతో ఇష్టంగా తమ సోదరులకు రాఖీ కడుతూ అండగా ఉండాలని కోరుకునే ఈ పర్వదినం మహిళల్లో ఎంతో ఆత్మస్థైర్యాన్ని నింపుతుందన్నారు. అందరం కుటుంబంగా ఉంటూ ముందుకుసాగుదామని ఎటువంటి కష్టమొచ్చినా చేయూతను అందిస్తానని అన్నారు. ఇల్లెందు పురపాలకాన్ని అన్ని రంగాలలో కంటే పారిశుధ్య విభాగంలో ముందుంచేందుకు కృషి చేద్దామన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## పీవైఎల్ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు

ఇల్లెందు, ప్రభాతవార్త:

పీవైఎల్ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను ఈ నెల 22, 23వ తేదీలలో మహబూబాబాద్ జిల్లా గార్ల మండల కేంద్రంలో నిర్వహించనున్నట్లు పీవైఎల్ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు మోతీలాల్ అన్నారు. సోమవారం ఇల్లెందు మండలంలోని పోలారంలో రాజకీయ శిక్షణా తరగతుల జయప్రదం చేయాలని కరపత్రాలను ఆవిష్కరించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువతరం నేడు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అధ్యయనం, చైతన్యం కావడం కోసం ఈ రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించకుండా యువతరం చెడుదోవ పట్టేందుకు దోహదం చేస్తున్నారన్నారు. ప్రస్తుతం దేశంలో మాదక ద్రవ్యాల బారిన పడి యువత పెడదోవ పట్టడంతో పాటుగా మహిళలపై అత్యాచారాలకు, హత్యలకు కారకులవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిగ్రీలు, పీజీల పట్టాలను చేతులో పట్టుకుని చదువుకున్న చదువులకు సరైన ఉద్యోగాలు రాక యువత ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఇటువంటి సమాజాలో మార్పు తీసుకొచ్చేందుకు పీవైఎల్ ఆధ్వర్యంలో ఈ నెల 22, 23వ తేదీలలో మహబూబాబాద్ జిల్లా గార్ల మండల కేంద్రంలో పీవైఎల్ రాష్ట్ర శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ తరగతులను యువత, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు మండల నాయకులు భావుసింగ్, మంగ్య, శ్యామ్, సరోజ, సురేశ్, బాలు, శంకర్, చిన్న, శ్రీను,రాములు, చారీ, రాజు, లక్ష్మణ్, నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు బియ్యం, సరుకుల వితరణ



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

ఇల్లెందు మండల రొంపేడు గ్రామపంచాయతీ పరిధిలోని స్రుజన ప్రియ ఫిల్లింగ్ స్టేషన్ యాజమాన్యం పలువురు పేదకులంబాలకు బియ్యం, సరుకులను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఫిల్లింగ్ స్టేషన్ యాజమాన్యం సోమవారం మొదటి వార్షికోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దయాగుణంను కలిగిఉండాలని పేర్కొన్నారు. నిరుపేదలకు కష్టకాలంలో ఆదుకున్నప్పుడే జీవితానికి సార్థకత ఉంటుందని తెలిపారు. ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే నానుడిని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టుకుని ముందుకెళ్లాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సింఘ్వీని రాజ్యసభకు ఎంపిక చేయడం సంతోషకరం: ఎమ్మెల్యే కోరం

ఇల్లెందు, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రం నుంచి రాజ్యసభకు అభిషేక్ సింఘ్వీని కాంగ్రెస్ అధిష్టానం ఎంపిక చేయడం హర్షణీయమని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. సోమవారం అసెంబ్లీలో అభిషేక్ సింఘ్వీ నామినేషన్ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ దీప్‌దాస్ గుప్తా, ఇతర ఎమ్మెల్యేలతో కలిసి కోరం కనకయ్య పాల్గొన్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టాలలో రాజ్యాంగ, న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి చట్టసభల్లో, కోర్టుల్లో గట్టిగా వాదించేందుకు రాష్ట్రం నుంచి రాజ్యసభకు అభిషేక్ సింఘ్వీని ఎంపిక చేయడం ఎంతో సంతోషకరమని అన్నారు. రాష్ట్రం నుంచి రాజ్యసభకు అభిషేక్ సింఘ్వీ ఎంపికైతే అనేక సమస్యలకు పరిష్కారాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాఖీ వేడుకలు

ఇల్లెందు, ప్రభాతవార్త:



రాఖీ పౌర్ణమి పురస్కరించుకుని పట్టణంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో పలువురు మహిళలు పార్టీ నాయకులకు రాఖీలను కట్టి వేడుకలను జరుపుకున్నారు. కాంగ్రెస్ మహిళా నాయకురాలు పలువురు పార్టీ నాయకులకు రాఖీలను కట్టి రాఖీ పండగ శుభాకాంక్షలను తెలియజేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎంతో మేలు చేస్తుందని హర్షం వ్యక్తం చేశారు. రైతు రుణమాఫీ, గ్యాస్ సబ్సిడీ, 200 యూనిట్ల కరెంట్ ఫ్రీ, గృహలక్ష్మి వంటి పథకాలు మహిళలకు ఎంతో మేలు చేస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు మహిళలు సైతం ఎంతో కృషి చేశారని ఈ కృషిలో పార్టీ నాయకుల అండ ఎంతో ఉందని అటువంటి నేపథ్యంలో తమకు అండగా నిలబడ్డ అన్నలకు రాఖీలను కట్టడం మరింత సంతోషాన్నిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు మడుగు సాంబమూర్తికి చిల్లా విజయభారతి, నిర్మల, సునీత, వీలు, స్వాతి, పద్మ రాఖీలను కట్టి శుభాకాంక్షలను తెలియజేశారు.

## విద్యార్థినులు చదువులో రాణించాలి: సిఐ



ఇల్లెందు , ప్రభాతవార్త:

విద్యార్థినులు నేటి సమాజంలో ముందుకు వెళ్లాలంటే చదువు ఎంతో కీలకమని గమనించి చదువుల్లో రాణించాలని ఇల్లెందు సిఐ బత్తుల సత్యనారాయణ అన్నారు. సోమవారం పట్టణంలో ఎస్‌ఎఫ్ఐ ఆధ్వర్యంలో సిఐ బత్తుల సత్యనారాయణకు విద్యార్థినులతో రాఖీలను కట్టించారు. ఈ సందర్భంగా సిఐ మహిళలకు, విద్యార్థినులకు రాఖీ పర్వదినం శుభాకాంక్షలను తెలియజేశారు. పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యార్థిని, విద్యార్థులు సోదర భావంతో ముందుకెళ్లాలని సూచించారు. మహిళలకు అండగా ప్రభుత్వం, అధికారులు ఎల్లప్పుడూ అండగా ఉంటాయన్నారు. పురుషులతో పాటుగా మహిళలు ప్రస్తుత సమాజంలో అన్ని రంగాలలో సమానంగా ముందుకు సాగాలని పేర్కొన్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బయ్యా అభిమన్యు దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వయసుతో సంబంధం లేకుండా మహిళలపై అత్యాచారాలు, హత్యలు కొనసాగుతున్నాయని ఇటువంటి ఘాతుకాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. సమాజంలో తోటి స్త్రీని గౌరవించే పరిస్థితిని తీసుకొచ్చేందుకు అవగాహన సదస్సులు, పలు కార్యక్రమాలను తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు భువన, అఖిల, స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాఖీ వేడుకలు

కొత్తగూడెం టౌన్, - ప్రభాతవార్త:

రాఖీ పూర్ణిమ వేడుకలు జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగాయి. దీంతో పట్టణ ప్రాంతం అంతా సందడి వాతావరణం నెలకొంది. సోమవారం రాఖీ పూర్ణిమ కావడంతో, పైగా సెలవుదినం కావడంతో రాఖీలు కొనుగోలు చేసేందుకు మహిళలు బారులు తీరారు. కొత్తగూడెం చిన్న బజార్, పెద్ద బజార్, ఎంజీరోడ్‌తో పాటు విద్యానగర్‌కాలనీ, పోస్టాఫీస్, బస్టాండ్ సెంటర్లలో రాఖీల షాపులు వెలిశాయి. అదే విధంగా రాఖీలు, స్వీట్లు కొనుగోలు చేయడంతో పాటు షాపింగ్ మాల్స్‌కు వెళ్లి దుస్తులు కొనుగోలు చేసుకునేందుకు సరదాగా కుటుంబ సభ్యులతో కలిసి రావడంతో





అంతా సందడిగా మారింది. అదే విధంగా పూల వ్యాపారులు సైతం పండుగ సీజన్ కావడంతో పువ్వులకు డిమాండ్ బాగానే ఉండటంతో మూర రూ.50 నుంచి రూ.100 వరకు విక్రయించారు. అయినా సరే మహిళలు కొనుగోలు చేసుకున్నారు. మార్కెట్‌లోకి వివిధ రకాల డిజైన్లలో రాఖీలు రావడంతో మహిళలు ఎగబడ్డారు. తమ అన్నా, తమ్ముళ్లకు రాఖీలు కట్టి హారతిచ్చి స్వీట్లు తినిపించారు.

## మహిళలకు రక్షణ కల్పించండి



కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 19 - (ప్రభాతవార్త):
భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రక్షాబంధన్ సందర్భంగా మహిళలకు రక్షణ కల్పించాలని సందేశాన్ని జిల్లాలో పలు అధికారులకు రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ జమండ్లమూడి భవ్య మాట్లాడుతూ.... దేశంలో మహిళలకు రక్షణ కరువైందని, మహిళలకు భద్రత కల్పించేందుకు సమాజంలో ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని అన్నారు. ప్రభుత్వాలు మహిళా హక్కుల పరిరక్షణకు, వారి సంరక్షణకై రూపొందించాలని చట్టాల సక్రమమైన అమలుకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళల పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు లింగ వివక్ష లేకుండా లింగ సమానత్వం కోసం కృషి చేద్దామని అన్నారు. త్రీటౌన్ సీఐ ప్రసాద్, ఎస్సై సోమేశ్వరావు, హెచ్‌సీలకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. వీరభద్రం, చరణ్య పాల్గొన్నారు.

## కొత్వాలకు రాఖీ కట్టిన ముస్లిం సోదరి



పాల్వంచ టౌన్, ఆగస్టు 19 - (ప్రభాతవార్త):
రాఖీ పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావుకు ముస్లిం సోదరి జకీరాం రాకీ కట్టి సోదరి భావం చాటారు. సోమవారం పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహంలో మహిళలు కొత్వాలకు రాఖీలు కట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... కులమతాలకు అతీతంగా రక్షాబంధన్ జరుపుకుంటారని, అన్నా చెల్లెళ్ల బంధానికి, అంతులేని అనురాగానికి ప్రతీక రక్షాబంధన్ అని కొత్వాల అన్నారు.

## పెనుబల్లి మండలంలో వైద్య శిబిరాలు



పెనుబల్లి, ఆగస్టు 19, ప్రభాతవార్త
మండలంలో జ్వరాలు విజృంభిస్తుండటంతో లంకాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం వీయం. బంజర్, పెనుబల్లి గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి కిరణ్‌కుమార్ తమ సిబ్బందితో కలిసి శిబిరాలకు హాజరైన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించేందుకు శాంపిల్స్ సేకరించి, జ్వర పీడితులకు మందులు పంపిణీ చేశారు. డెంగ్యూ బారినపడి బాధపడుతున్న కుటుంబాలను వైద్య సిబ్బంది సందర్శించి, పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, పొట్టెమ్మ, అలేఖ్య, నాగమణి, కవిత, కరీముల్లా, రవికుమార్, ఎఎన్ఎం కుమారి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఇంటింటా రక్షన్ బంధన్ వేడుకలు

పెనుబల్లి, ఆగస్టు 19, ప్రభాతవార్త
కులమతాలకతీతంగా రక్షా బంధన్ వేడుకలను సోమవార పెనుబల్లి మండలంలో ఊరూరా, ఇంటింటా ఘనంగా జరుపుకున్నారు. కుల మతాలకతీతంగా పేద, ధనిక అనే తేడా లేకుండా సోదరభావానికి ప్రతీకగా జరుపుకునే రక్షాబంధన్ వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఆడపడుచులతో పండుగ వాతావరణం నెలకొంది. రాఖీ షాపులు, స్వీట్లు షాపుల వద్ద జనం కిటకిటలాడుతూ కనిపించారు.

## జూలూరుపాడులో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



జూలూరుపాడు, ఆగస్టు 19 - (ప్రభాతవార్త):
అన్నా చెల్లెలు అక్కా తమ్ముళ్ల ఆత్మీయతక, ప్రేమానురాగాలకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుకలను సోమవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసంలో వచ్చే పౌర్ణమిని హిందూ సంప్రదాయం ప్రకారం రాఖీ పండుగగా చెప్పుకుంటూ వేడుకలు జరుపుకుంటారు. ఉదయం నుంచి సోదరులకు రాఖీలు కట్టేందుకు సోదరీమణులు బయల్దేరారు. మండల కేంద్రం మహిళల రాకపోకలతో సందడిగా మారింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు పండుగ వాతావరణం నెలకొంది. రాఖీ సందర్భంగా స్వీట్లు షాపులు రాఖీల దుకాణాలు వెలిశాయి. కొద్దిసేపు వర్షం కురిసినప్పటికీ రాఖీ, మిఠాయిలకు గిరాకీ పెరిగింది. సోదరీమణులు సోదరులకు రాఖీ కట్టి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య చికిత్సలు వినియోగించుకోండి - జూనియర్ సివిల్ జడ్జి స్వప్న



కొత్తగూడెం టౌన్, ఆగస్టు 19 - (ప్రభాతవార్త):
కొత్తగూడెం బూడిదగడ్డ బస్తీకి చెందిన అడ్వకేట్ తలుగుశాంత ద్వితీయ కుమార్తె టి.స్వప్న (భర్త దాసరి కార్తీక్) ప్రస్తుతం నిడమనూరు మిర్యాలగూడ నల్గొండ జిల్లాలోని మున్సిఫ్ కోర్టులో జూనియర్ సివిల్ జడ్జిగా గత ఆరు సంవత్సరాల నుంచి విధులు నిర్వహిస్తూ ఉన్నారు.



స్వస్థలం పుట్టిల్లు కొత్తగూడెం కావడం చేత మొదటి ప్రసవం కోసం కొత్తగూడెం వచ్చారు. ఉన్నత చదువులు చదివి న్యాయస్థానంలో న్యాయమూర్తి పదవిలో ఉండి కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులో ఉన్నప్పటికీ ఇతర సామాన్య ప్రజలకు ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం కలిగే విధంగా కొత్తగూడెం రామవరంలోని ప్రభుత్వ మాతాశిశు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఈ నెల 18వ తేదీన ఆదివారం నాడు సిజరిన్ ఆపరేషన్ ద్వారా ఆడబిడ్డకు జన్మనిచ్చారు. జూనియర్ సివిల్ జడ్జి స్వప్నకు వైద్య సేవలు అందించడంలో డాక్టర్ సారిక, ఆస్పత్రి సిబ్బంది పూర్తిగా వైద్య సహకరించారని జడ్జి తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆస్పత్రిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలు ఉపయోగించుకోవాలని పూరినత నమ్మకంతో ప్రభుత్వ దవాఖానాల్లో వైదనయం పొందాలని పిలుపునిచ్చారు.




### అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

దమ్మపేట, ఆగస్టు 19 ప్రభాతవార్త



శ్రావణ పౌర్ణమి పురస్కరించుకొని రక్షాభంధన్ వేడుకలు సోమవారం దమ్మపేట మండల వ్యాప్తంగా అన్నా-చెల్లెళ్ళు, అక్కా-తమ్ముళ్ళు ఘనంగా జరుపుకున్నారు. సోదర, సోదరీమణుల ఆప్యాయతలకు చిరునామాగా నిలిచే రాఖీలను సోదరుల చేతికి కట్టి శుభాకాంక్షలు తెలుపుకొని మిఠాయిలు తినిపించుకున్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చి రాఖీలు కట్టడంతో పలు ఇళ్ళల్లో పండుగ వాతావరణం నెలకొంది. కాగా కొన్నిచోట్ల రాఖీలకు బహుమతిగా పలు వస్తువులు పరస్పరం అందించుకోవడం నేపధ్యంలో దమ్మపేట వ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది.

## ఎన్నికల హామీలను ప్రభుత్వం అమలు చేయాలి



దమ్మపేట, ఆగస్టు 19 ప్రభాతవార్త:
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రం దమ్మపేటలో రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఈనెల 22న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిర్వహించ తలపెట్టిన ధర్నాకు సంబంధించిన పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అమర్లపూడి రాము మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కొత్త రేషన్ కార్డులు ఇస్తామని, చేయూత పింఛను రూ.4వేలు పెంచుతామని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థలం ఉన్నవారికి రూ.5లక్షలు ఇస్తామని, రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని, నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన, జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ఇలా అనేక హామీలు ఇచ్చి 8 నెలలు గడుస్తున్నా హామీలు అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కురసం ముత్యాలరావు, పండూరి వీరబాబు, రాముడు, కుంజా కాంతారావు, పాపారావు, రంగారావు, పూజల సంజీవరావు, ముక్తేశ్వరి, నాగేష్, జగన్ మహేష్ పాల్గొన్నారు.

## పేటలో రక్షా బంధన్ సందడి

అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 19 ప్రభాతవార్త



అన్నాచెల్లెళ్ళ ఆప్యాయ అనురాగాలకు ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి వేడుకలు అశ్వారావుపేట మండల వ్యాప్తంగా సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుండి పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుదూర ప్రాంతాల నుండి సోదరులకు రాఖీలను కట్టేందుకు ఒకరోజు ముందుగానే వచ్చి రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించుకున్నారు. పెద్ద వారు చిన్నవారిని ఆశీర్వదించారు. పట్టణంలోని సందడి వాతావరణం నెలకొంది. మిఠాయి దుకాణ యజమానులు ప్రత్యేక కౌంటర్‌లను ఏర్పాటు చేసి అమ్మకాలు జరిపారు. పిల్లలు, పెద్దలు అనే తేడాలు లేకుండా అన్నయ్యలకు చెల్లెళ్ళు, తమ్ముళ్ళకు అక్కలు రాఖీలు కట్టి తమ ఆప్యాయ అనురాగాలను చాటుకున్నారు.

# వైరా డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా లయన్ డాక్టర్ దారెల్లి కోటయ్య



వైరా, ఆగస్ట్19,ప్రభాతవార్త:

వైరా డాక్టర్స్ అసోసియేషన్ సమావేశం శ్రీశారద నర్సింగ్ హోమ్‌లో సోమవారం లయన్స్ ఐ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిది. ఈ సమావేశంలో డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ వైరా డాక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. డాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులుగా సీనియర్ వైద్యులు శ్రీశారదా నర్సింగ్ హోమమ్ చైర్మన్ లయన్ డాక్టర్ దారెల్లి కోటయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని, సెక్రటరీగా డాక్టర్ భార్గవ, ట్రెజరర్‌గా డాక్టర్ నీలా సతీష్‌కుమార్‌లను, కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు డాక్టర్ మురళీకృష్ణ తెలిపారు. అనంతరం నూతనంగా అధ్యక్షులుగా ఎన్నికైన డాక్టర్ కోటయ్య మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. నా బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు. డాక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి డాక్టర్ తుమ్మా శ్రీనివాసరెడ్డి, పెంట్యాల భాస్కర్‌రావు, మోహన్‌రావు, వుంద్రు శ్యామ్‌బాబు, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూరినత, డాక్టర్ ఆశాజ్యోతి, హరిత, అరుణలక్ష్మి, డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ రవిచంద్ర, డాక్టర్ శ్రీధర్‌గౌడ్, డాక్టర్ కాపా చంద్రకళ, లయన్స్ సభ్యులు వనమా విశ్వేశ్వరరావు, నూతకాని జైపాల్, పెనుగొండ ఉపేందర్‌రావు, చింతోజు నాగేశ్వరరావు, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్‌రాయి, లగడపాటి ప్రభాకర్‌రావు, మిట్టపల్లి సత్యంబాబు, నూకల శ్రీనివాసరావు, నూకల ప్రసాదరావు, వై.బుచ్చిరామారావు, కౌన్సిలర్ మాదినేని సునీత, వుంద్రు వరలక్ష్మి, అబ్బూరి రమేష్ తదితరులు నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు.

# ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు





వైరా, ఆగస్ట్19,ప్రభాతవార్త:

రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని వైరా పట్టణంలో మున్సిపాలిటీలో మండలంలో సోదరీమణులు తమ సోదరులకు మండలంలో సోదరీమణులు తమ సోదరులకు రాఖీలు కట్టారు. ఆడబిడ్డలు తమ పుట్టింటికి చేరుకొని రక్తం పంచుకు పుట్టిన సోదరులకు రాఖీలు కట్టి బహుమతులు అందుకున్నారు. అలాగే వారి ఆశీర్వచనాలు పొందారు. రాఖీలు కట్టి వారి ఆనందాన్ని సోదరీసోదరుల మధ్య అనురాగాలకు, రాఖీ పండు అమ్మాయిలను నువ్వు గౌరవించుకోవాల్సిన అవసరాన్ని రాఖీ పండుగ చాటి చెబుతుందని వుంద్రు వరలక్ష్మి తెలిపారు. మహిళా భద్రతకు పాటుపడదామని రాఖీ పండుగ సందర్భంగా అందరూ ప్రతినభూనాలన్నారు. మహిళలను గౌరవించుకోవడం మన సంస్కృతి, ప్రతి ఆడపడచు, అన్నదమ్ములతో ఎంతో ఉత్సాహాన్ని, ఆనందాన్ని పంచుకునే పండుగ రాఖీ పండుగ అని అన్నారు. సోదరులు అందరూ బాగుండాలని ప్రతి ఆడబిడ్డ కోరుకుంటుందని తెలిపారు. సమాజంలో వస్తున్న రకరకాల మార్పులు వలన మహిళల పట్ల అనేక రకాల హింస జరుగుతుందనాననరు. ప్రతి సోదరుడు తన సోదరికి సమాజంలో ఎలా సెక్యూరిటీ, గౌరవం పొందాలి అనుకుంటారో అలాగే ప్రతి ఒక్కరూ తమ అక్కచెల్లెమ్మల మాదిరి సమాజంలో ప్రతి ఆడబిడ్డను గౌరవించాలని అన్నారు. ప్రతి మహిళను మన ఇంటి బిడ్డగా చూస్తే అఘాయిత్యాలు, అత్యాచారాలు జరగవన్నారు. ఆడబిడ్డలకు స్వేచ్ఛగా తిరిగే అవకాశం ఇద్దాం..ఎదగనిద్దాం అంటూ అందరికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# వైరాలో వరల్డ్ ఫొటోగ్రఫి డే వేడుకలు



వైరా, ఆగస్ట్19,ప్రభాతవార్త:

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలోని ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫొటోగ్రాఫర్ అధ్యక్షుడు తేళ్లపుట్ట వెంకటేశ్వరరావు ఆధ్వరనయంలో వరల్డ్ ఫొటోగ్రాఫర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫొటోగ్రాఫర్స్ యూనియన్ నాయకులు కెమెరా సృష్టికర్త లూయిస్ డాగ్ రే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఫొటోగ్రాఫర్స్‌తో కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఫొటోగ్రాఫర్లు నేడు ప్రపంచ ఫొటోగ్రాఫి దినోత్సవ వేడుకలు జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. ఫొటోగ్రాఫర్లు మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీని పెంచుకోవాలని కోరారు. ప్రభుత్వం ఫొటోగ్రాఫర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. ఫొటోగ్రాఫర్‌డే సందర్భంగా నూతన ఫొటోగ్రాఫర్స్‌కి ఐడి కార్డులు అందజేశారు. అనంతరం సీనియర్ ఫొటోగ్రాఫర్స్ ఏపూరి రాజారావు, బాణాల జనార్ధన్‌రావు, తేల్లపుట్ట నాగేశ్వరరావు, ఆదూరి ప్రేమ్‌కుమార్, బి.కృష్ణ, ప్రభాకర్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా నాయకులు ఏపూరి రాజారావు, ఎక్కిరాల శ్రీనివాసరావు, అధ్యక్షులు తేల్లపుట్ట నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, మండల యూనియన్ నాయకులు వినోద్‌కుమార్, ప్రేమ్‌కుమార్, గద్వాల్ రవీందర్, బాబు, వెంకటేశ్వర్లు, కిషోర్, నాగరాజు, ఫొటోగ్రాఫర్లు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# రాఖీ పౌర్ణమి సందర్భంగా శివాలయంలో ప్రత్యేక పూజలు



కారేపల్లి, ఆగష్టు 19, ప్రభాతవార్త :

రాఖీ పౌర్ణమి సందర్భంగా కారేపల్లి రైల్వే స్టేషన్‌బజార్‌లోగల పురాతన శివాలయంలో శ్రావణ సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో వర్షాలు సకాలంలో కురవాలని, రైతులకు సమృద్ధిగా పంటలు పండాలని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు మార్వాడి సమాజసభ్యులు సురేందర్ మణియార్ తెలిపారు. ప్రతి సంవత్సరం కారేపల్లిలో నివసిస్తున్న మార్వాడి కుటుంబాలు ప్రత్యేకంగా పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. మండల మార్వాడి సమాజ్ ఆధ్వర్యంలో ఆలయ పూజారి సాయిశర్మ పర్యవేక్షణలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. సురేందర్‌మణియార్, వందన, సురేష్‌కుమార్, మంజుల, ఓం ఊర్మిళ దంపతులు ప్రత్యేక హోమంలో పాల్గొన్నారు. అభిషేకాలు,అలంకరణ,రుద్ర నవగ్రహ హోమాలు, జయాతి హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మహానివేదన, నీరాజన, మంత్రపుష్పం నిర్వహించి తీర్థప్రసాదాలు భక్తులకు అందజేసారు.

# కారేపల్లిలో రాఖీ పౌర్ణమి సందడి

కారేపల్లి, ఆగష్టు 19, ప్రభాతవార్త :

స్తానిక బస్టాండ్ సెంటర్‌లో రాఖీ పౌర్ణమి సందర్భంగా రాఖీల విక్రయాలతో ప్రత్యేక దుకాణాలు వెలిసాయి. అక్కాతమ్ముళ్లు, అన్నాచెల్లెళ్ల అనుబంధానికి అర్థం పట్టే వేడుక రాఖీ పౌర్ణమికి. వ్యాపారులు రకరకాల రాఖీలతో విక్రయాలతో సిద్దంగా ఉంచారు.

# ఉజ్జయిని మధ్యప్రదేశ్‌లో సప్తాహం,సామూహిక భజనలు

కామేపల్లి, ఆగష్టు 19 ప్రభాతవార్త:

కామేపల్లి గ్రామానికి చెందిన అవధూతేంద్ర భక్త మండలి ఆధ్వర్యంలో మధ్యప్రదేశ్‌లోని మహాంకాళి దేవాలయంలో సోమవారం నుండి హరేరామ నామ సప్తాహం ప్రారంభం అయ్యాయి.భక్త మండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ నేతృత్వంలో సుమారు 60 మందికి పైగా భక్తులు తరలివెళ్లి ఉజ్జయినిలోని మహాకాళేశ్వరాలయంలో ఏడు రోజుల పాటు సప్త కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.అయోధ్య మధురమాయ కాళీ కాంచి అవంతికపురి ద్వారవతి చేయవా సప్త అయితేమోక్షదాయక భారతదేశంలోని ఏడు పుణ్యక్షేత్రాలలో భక్త మండలి ఆధ్వర్యంలో ఒక్కొక్క చోట ఏడు రోజుల పాటు భగవన్నామ సంకీర్తన చేసేందుకు సంకల్పించారు.దానిలో భాగంగా నాలుగు పుణ్యక్షేత్రాలు పూర్తిచేసుకుని ఐదవ పుణ్యక్షేత్రమైన మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని నగరంలోని మహాకాళేశ్వరాలయంలో సప్తాహ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.సుమారు 60 మందికి పైగా భక్తులతో సంకీర్తన చేయటం గొప్ప విశేషం.ప్రతి రోజు రామాయణ భారత భాగవత విశేషాలు,ప్రవచనాలు,హనుమాన్ చాలీషా పారాయణం తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.మహోత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న జి.శివాజీకి భక్తులు కృత్షతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శివాజీ తోపాటు సాయికుమార్,ప్రముఖ ప్రవచనకర్త రామానుజదాస్,సర్వలక్ష్మీ,వనం సూర్యప్రకాష్,నాగపణి,కేసగాని నాగయ్య,భాగ్యమ్మ తదితర భక్త బృందం పాల్గొన్నారు.

## ఎల్‌విఆర్ హాస్పటల్ ప్రారంభించిన డాక్టర్ మట్టా



సత్తుపల్లి, ఆగస్టు 19, ప్రభాతవార్త

సత్తుపల్లి పట్టణంలోని జువల్లి కంటి ఆసుపత్రి వీధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎల్‌విఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌ను రాష్ట్ర కాంగ్రెస్



పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ సోమవారం ప్రారంభించారు. సత్తుపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ ఆర్యవైశ్య సంఘ నాయకులు వనమా వాసు కుమారుడు డాక్టర్ వనమా లక్ష్మణ్ సాయి, ఎండి. జనరల్ నూతనంగా ఏర్పాటు చేసిన ఈ హాస్పటల్‌ను డాక్టర్ దయానంద్ ప్రారంభించారు. అత్యాధునిక వైద్య సదుపాయాలతో ఏర్పాటు చేసిన ఈ ఆసుపత్రి నియోజకవర్గంలోనే చుట్టు ప్రకల ప్రాంతానికి భవిష్యత్తులో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా దయానంద్ తెలిపారు. వనమా లక్ష్మణ్‌సాయి దంపతులు ఎండి. జనరల్‌తో పాటు చర్మవ్యాధులకు సంబంధించిన చికిత్సలను అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ తోట సుజలారాణి, సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు వందనపు సత్యనారాయణ. ప్రముఖులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మన్‌ను సన్మానించి వనమా వాసు...

నూతనంగా ఏర్పాటు చేసిన ఎల్‌విఆర్ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధులుగా మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావులను వనమా వాసు, ఆయన కుమారుడు డాక్టర్ లక్ష్మణ్ సాయి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు షేక్ చాంద్‌పాషా, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం, స్పీకర్‌లకు రాఖీలు కట్టిన ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి, ఆగస్టు 19, ప్రభాతవార్త



రాఖీ పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, అసెంబ్లి స్పీకర్ గడ్డం ప్రసాద్ రావులను హైద్రాబాద్‌లోని వారి కార్యాలయాల్లో కలుసుకుని సోమవారం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్‌లు రాఖీలను కట్టి, శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించి అన్నా చెల్లెళ్ళ అనుబంధాన్ని గుర్తు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు ఎమ్మెల్యేకు ఆశీస్సులందజేశారు.





## ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

కల్లూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త



హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిలర్ ఆఫ్ పీపుల్ చైర్‌పర్సన్ డాక్టర్ ఉన్నం జ్ఞాన సుందరి తెలంగాణ ప్రజానీకానికి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఖమ్మం జిల్లాలో పర్యటించిన ఆమె కల్లూరు పట్టణ కేంద్రంలో తన సోదరుడు కావేటి రాధాకృష్ణమూర్తికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో కుటుంబం వర్ధిల్లాలని దీవించి, అన్నదమ్ములు, అక్కచెల్లెళ్ళ బంధాలు ఎంత కాలమైనా చెక్కుచెదరకుండా ఉండేందుకు ఆడబిడ్డలు తన సోదరులకు రాఖీ కడతారని ఆమె తెలిపారు.

**హెచ్‌ఆర్‌ఆర్‌పిసిసి తెలంగాణ వైస్ ప్రెసిడెంట్‌గా కావేటి....**

తెలంగాణ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్ వైస్ ప్రెసిడెంట్‌గా కావేటి రాధాకృష్ణమూర్తిని నియమించినట్లు చైర్‌పర్సన్ డాక్టర్ ఉన్నం జ్ఞాన సుందరి తెలిపారు. సోమవారం ఆయన నివాస గృహానికి వచ్చి చైర్మన్ గుర్తింపు కార్డులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపి స్టేట్ సెక్రటరీ కాసుల పద్మ, ఏపి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రామాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫొటోగ్రాఫర్లకు సన్మానం



తల్లాడ, ఆగస్టు 19, ప్రభాతవార్త

తల్లాడలో జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫొటోగ్రాఫర్లకు సన్మానం చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు బెల్లంకొండ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఫొటోగ్రాఫర్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫొటోగ్రఫీ అందమైన వృత్తి అని, నేటి డిజిటల్ యుగంలో ఫొటోగ్రఫీకు భవిష్యత్తు లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దారా శ్రీను, కటికి వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి, వెంకట నారాయణరెడ్డి, దాసరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరులో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు





కల్లూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో రాఖీ పౌర్ణమి పండుగ సందర్భంగా అక్కా చెల్లెళ్ళు కలిసి తమ తమ్ముడు, అన్నలకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలో రాఖీ మిఠాయిల దుకాణాలు, బస్సులు కూడా కిటకిటలాడాయి. రాఖీ, మిఠాయిల దుకాణాదారులు ఇదే అదునుగా భావించి ధరలు పెంచేశారు.

**దయానంద్‌కు రాఖీ కట్టిన మార్కెట్ చైర్మన్....**

రాఖీ పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్‌కు కల్లూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి రాఖీ కట్టి శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామంలో రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మిధిలశ్రీ వేదాంత్ శివ సాయికుమార్‌కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపింది. ఈ సందర్భంగా స్వీట్లు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో కటికి నరసింహారావు, మౌనిక తదితరులు పాల్గొన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## తల్లాడ మండలంలో ఆరోగ్య శిబిరాలు



తల్లాడ, ఆగస్టు 19, ప్రభాతవార్త

వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో తల్లాడ మండలం అన్నారుగూడెం, నూతనకల్, మల్లవరం గ్రామాలలో తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందితో సోమవారం ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్ మాట్లాడుతూ విష జ్వరాలు వ్యాప్తి చెందుతున్న తరుణంలో ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా దోమలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఎవరికైనా జ్వరం, ఒళ్ళు నొప్పులు మొదలైన లక్షణాలుంటే వెంటనే తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి చికిత్స పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ విజయ చందర్, డాక్టర్ గోపి, డాక్టర్ శ్రీకాంత్, హెల్త్ సూపర్‌వైజర్లు కొత్తా పెద్ద పుల్లయ్య, జయలక్ష్మి, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ మండలాన్ని హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించాలి



తల్లాడ, ఆగస్టు 19, ప్రభాతవార్త

మండలంలోని వైద్య ఆరోగ్య పరిస్థితిపై తల్లాడ మండలాన్ని హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించాలని భారతీయ జనతా పార్టీ తల్లాడ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు. జిల్లా పార్లమెంటరీ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వరరావు, మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామంలో ప్రతి ఇంట్లో అందరూ వైరల్ జ్వరాలతో బాధపడుతున్నారని, విష జ్వరం తట్టుకోలేక బాలపేటలో ఒకరు మరణించారని, ఆరోగ్య శిబిరాలు పెట్టినప్పటికీ వారిచ్చే మందులతో జ్వరాలు ఏ మాత్రం తగ్గడం లేదని, ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి అప్పుల బారిన పడుతున్నారని,గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం సరిగా లేదని, వెంటనే మండలాన్ని హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆపరేటివ్ సెల్ కన్వీనర్ చల్లా నాగులు, నాయకులు దూపాటి భద్రరాజు, మండల ప్రధాన కార్యదర్శి గాదె కృష్ణారావు, మండల ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి కృష్ణ, సంగీతం సాయి చందు, మండల కార్యదర్శి రాయల రమేష్, యువ మోర్చా మండల అధ్యక్ష కార్యదర్శులు ఎల్లంకి సుధాకర్, చల్లా నరేష్, దళిత మోర్చా మండల అధ్యక్షుడు గొల్లమందల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోండ్రుపాడులో కరెంట్ అవస్థలు

పెనుబల్లి, ఆగస్టు 19, ప్రభాతవార్త

కోండ్రుపాడు గ్రామంలో గృహ వినియోగదారులు నిత్యం కరెంట్ కోతలతో నానా అవస్థలకు గురవుతున్నారు. గ్రామంలో గృహ విద్యుత్ కనెక్షన్లకు, ట్రాన్స్‌ఫార్మర్లకు మధ్య వ్యత్యాసం అధికంగా ఉండటంతో నిత్యం కరెంట్ సమస్యలు వస్తున్నాయి. దీని వలన గృహ వినియోగదారులు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. దోమల విపరీతంగా ఉండటం, రాత్రులు గంటలు గంటలు కరెంట్ పోవడంతో కరెంట్ సమస్యపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్‌శాఖ అధికారులు ఇకనైనా గ్రామంలో నిత్యం విద్యుత్ అంతరాయానికి గల కారణాలను తెలుసుకొని సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



*కామేపల్లి, ఆగస్టు 19 (ప్రభాతవార్త):*
కామేపల్లి మండలంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవంను సోమవారం ఘనంగా జరుపుకున్నారు.మండల ఫోటో,వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగ్యూర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.సీనియర్ఫోటోగ్రాఫర్లు ముచ్చర్లకు చెందిన శ్రీనివాస్,గోవింద్రాలకు చెందిన ఉస్సేన్,కామేపల్లికి చెందిన కామ వెంకన్నను శాలువా కప్పి సత్కరించి సేవలను ప్రశంసించారు.స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఫోటో,వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ అధ్యక్షులు వరికొల్లు లక్ష్మీనారాయణ,ప్రధాన కార్యదర్శి బానోత్ మోహన్,కోశాధికారి ఘనపారపులక్ష్మీనారాయణ,మండల పరిధిలోని ఫోటో,వీడియో గ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి వేదిక



*కామేపల్లి, ఆగస్టు 19 (ప్రభాతవార్త):*
ప్రజా సమస్యల సత్వర పరిష్కారంకు ప్రజావాణి కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని కామేపల్లి తహశీల్దార్ సీహెచ్ సుధాకర్అన్నారు.స్థానిక కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. సాధ్యమైనంత వరకు ఆయా సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. అనంతరం తహశీల్దార్ సుధాకర్ మాట్లాడుతూ....ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రజలు ఖమ్మం కలెక్టరేట్‌కు వెళ్ళకుండానే ఇక్కడే ప్రజావాణిలో అన్నిశాఖల మండల అధికారులు అందుబాటులో ఉంటున్నందున సమస్యలను వారి దృష్టికి తీసుకవచ్చి పరిష్కరించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి.రవీందర్,ఎంపీవో పి.ప్రభాకర్‌రెడ్డి, ఏవో బి.తారాదేవి, మిషన్ భగీరథ ఏఈఈ బి.సతీష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీ, ముచ్చర్ల ఎస్సీ బాలుర వసతిగృహం సంక్షేమ అధికారి జే.వేణు,ఆశ్రమ పాఠశాల హెచ్ఎం రమేష్,ఎపిఎంకట్టా సురేందర్‌బాబు,సిసి పి.శ్రీనివాసు,ఎంఐసి కో ఆర్డినేటర్ బాలాజీ,ఆర్ఐ సక్రు నాయక్,పిఆర్ ఏఈఈ,ఐబి ఏఈఈ వినోద్,ఏఎస్‌డబ్ల్యూవో,ట్రాన్స్‌కో లైన్‌మెన్ ముడిక శ్రీనివాస్‌తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాఖీ వేడుకలు



*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 19 - (ప్రభాతవార్త):*



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ సోదరి వల్లూరిపల్లి ఉషారాణి శ్రీనగర్‌లోని ఆయన నివాసంలో రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. తమ్ముడిని ఆశీర్వదించారు. రాఖీ పండుగ పర్వదినాన కొత్తగూడెం బ్రహ్మకుమారీస్ ఆధ్యాత్మిక సంస్థ కోనేరు స్వగృహంలో కోనేరు చిన్నికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



*నేలకొండపల్లి, ఆగస్టు 19 (ప్రభాతవార్త):*
రక్షాబంధన్ పర్వదినోత్సవంను పురస్కరించుకుని సోమవారం నేలకొండపల్లి లోని మండల సిపిఎం కార్యాలయం నందు ఐద్వా మండల మహిళా సంఘం ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి పట్టణ సిపిఎం కార్యదర్శి మందడపు మురళీకృష్ణ, సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, రావెళ్ళ సుదర్శన్‌రావులకు ఐద్వా మహిళా సంఘం నాయకులు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా సంఘం జిల్లా, మండల నాయకులు బెల్లం లక్ష్మీ, మున్నంగి లక్ష్మీ, సిరికొండ వెంకట్రావమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఏవో తారాదేవి పొలం బాట

*కామేపల్లి, ఆగస్టు 19 (ప్రభాతవార్త):*



కామేపల్లి మండల వ్యవసాయ అధికారి భూక్యా తారాదేవి రాఖీ పౌర్ణమి నాడు కూడా పొలం బాట నిర్వహించారు.మండల పరిధిలోని గ్రామాలలో వ్యవసాయ క్షేత్రంలో వ్యవసాయ పనులు నిర్వహిస్తున్న సోదరులు తోపాటు అన్నదాతలకు సోమవారం రాఖీలు కట్టారు.స్వీట్లు తినిపించి ఆశీర్వదించారు.వానా కాలంలో సాగుచేసిన పంటలు అధిక దిగుబడిని ఇవ్వాలని తద్వారా అన్నదాతలు ఆర్థికంగా బలోపేతమై ప్రగతి పథంలో పయణించాలని, మండలం వ్యవసాయ రంగంలో ఆదర్శంగా నిలవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.అన్నదాతలకు బొట్లు పెట్టి రాఖీలు కట్టి స్వీట్లు తినిపించి అంతా వారికి మంచి జరగాలని ఆశీర్వదించారు.వ్యవసాయ సాగులో మెళకువలపై రైతులకు ప్రత్యక్ష పద్ధతిలో క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించి చైతన్య పర్చడం జరిగింది.పండుగ నాడు ఏవో పొలం బాట నిర్వహించడంతో రైతులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## కామేపల్లిలో ఘనంగా రక్షాబంధన్





*కామేపల్లి, ఆగస్టు 19 (ప్రభాతవార్త) :*
కామేపల్లి మండల వ్యాప్తంగా సోమవారం రక్షా బందన్ వేడుకలను సాంప్రదాయబద్దంగా ఘనంగా నిర్వహించారు.అన్నా చెల్లెల్ల అనురాగ బంధానికి ప్రతీకగా రక్షా బందన్ వేడుకలను జరుపుకోవడం జరిగింది.సోదర సోదరీమణుల మధ్య ఉన్న అనురాగ, ఆప్యాయతలకు ప్రతీకగా ఈ రక్షా బందన్‌ను జరుపుకోవడం జరిగింది. గత ఏడాదికంటే ఈ ఏడాది రక్షా బందన్ వేడుకల ప్రాధాన్యత కొంత పెరిగింది.అయితే రాఖీల ధరలు మాత్రం విపరీతంగా పెరగడంతో మహిళలు కొంత ఆర్థిక భారానికి లోనుకావడం జరిగింది.మండల పరిధిలోని పండితాపురంలో నిర్వహించిన రక్షాబంధన్ వేడుకల్లో డిసిసిబి డైరెక్టర్‌మేకల



వ ం ల్లి బా బు యా ద వ్ పాల్గొన్నారు.మల్లిబాబు యాదవ్‌కు వారి చెల్లెల్లు సైదమ్మ,పద్మ,కుటుంబ సభ్యులు అన్నపూర్ణ, ధనలక్ష్మీ, కవిత తదితరులు పాల్గొన్నారు. మద్దులపల్లిలో నిర్వహించిన రాఖీ పౌర్ణమి వేడుకలలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్, కామేపల్లిలో నిర్వహించిన వేడుకలలో పివైఎల్ రాష్ట్ర నేత ఎన్‌వి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.వారికి సోదరులు నవ్య తదితరులు రాఖీలు కట్టారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## చరిత్రను సజీవంగా నిలిపేది ఫోటో మాత్రమే




*నేలకొండపల్లి, ఆగస్టు 19 (ప్రభాతవార్త):*
ప్రతి దృశ్యం మరువ లేనిది, జ్ఞాపకమై నిలిచేది, నిన్ను నీలా చూసేది, చూపించేది, కాలగర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా నిలిపేది ఫోటో మాత్రమేనని నేలకొండపల్లి మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గొలుసు ఆంజనేయులు వెల్లడించారు. 185వ వరల్డ్ ఫోటోగ్రఫీడేను పురస్కరించుకుని ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం వేడుకలను సోమవారం నేలకొండపల్లి నందు మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అలాగే, ఫోటో, వీడియో గ్రాఫర్స్ ఒకరికి ఒకరు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గొలుసు ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి కొమ్మూరి నరేష్, కోశాధికారి వల్లాల ఉపేందర్, నాయకులు రామగిరి రవి, కందికొండ శ్రీనివాసరావు, కైలాసపు రేణు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఆమరణ దీక్ష విరమించిన చలమయ్య



*నేలకొండపల్లి, ఆగస్టు 19 (ప్రభాతవార్త):*
జిల్లా లోని ప్రతి మండలంలో దివ్యాంగుల హక్కుల చట్టంను అమలు చేసే విధంగా చర్యలు చేపడతామని ఖమ్మం పోలీస్ కమీషనర్ ఆదేశాలు ఇచ్చారని, ఆమేరకు ఆమరణ నిరాహారదీక్ష విరమించాలని నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్ సోమవారం దీక్షా శిబిరం వద్దకు వచ్చి చెప్పడంతో గత కొద్ది రోజులుగా రిలేనిరాహారదీక్షలు, ఆతర్వాత ఆమరణ నిరాహారదీక్షలు చేస్తున్న టిడిజేపిసి అధ్యక్షుడు పివి చలమయ్య తన ఆమరణదీక్షను విరమించారు. ఆమరణదీక్ష చేస్తున్న టిడిజేపిసి అధ్యక్షుడు పివి చలమయ్యకు ఆసంఘం కోశాధికారి ఎస్‌కే.సైదులు, నాయకులు దేగల వేణు చేతుల మీదుగా పివి చలమయ్యకు నిమ్మరసం త్రాగించి దీక్ష విరమింప చేసారు. ఈ కార్యక్రమంలో టిడిజేపిసి గౌరవాధ్యక్షుడు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, సంఘం నాయకులు గదుపూడి భాస్కరరావు, బాజీ రామకృష్ణ, కొరివి వీరన్న, దేగల వేణు, వెంకట్, తోళ్ళ నాగులుమీరా, వెంకన్న, చందరరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

*కామేపల్లి, ఆగస్టు 19 (ప్రభాతవార్త):*
కామేపల్లి మండల అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహిస్తున్నట్లు రైతు సంఘం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ,ఇంజం నాగభూషణం, ఏపూరి లతా దేవి, అంతోటి అచ్చయ్య,మల్లెంపాటి శ్రీనివాసరావు,భాగం రంగారావు,ఎన్‌వి రాకేష్,భూక్యా శ్రీను నాయక్ సోమవారం తెలిపారు.ప్రభుత్వం కాల పరిమితి,ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకులో రైతులు తీసుకున్న రెండు లక్షల రుణాలను మాఫీ చేయాలని ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రాజకీయాలకతీతంగా నిర్వహిస్తున్న ఈ ధర్నా కార్యక్రమంలో రైతులు విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ట్రైబల్ మ్యూజియంను సందర్శించిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ బృందం





**భద్రాచలం, ప్రభాతవార్త :**
భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజైనింగ్ ఇన్స్టిట్యూషన్ అహ్మదాబాద్ నుంచి వచ్చిన సంకల్ప బృందంతో కలిసి జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ సందర్శించారు. మ్యూజియంలోని పాతతరంకు సంబంధించిన ప్రతి ఒక్క వస్తువుకు సంబంధించిన అంశం గిరిజనులు వాడిన వస్తువుల విధానం గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఆదివాసీ గిరిజన గ్రామాలలోని జీవన విధానాలు, సాంస్కృతి సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు చాలా భిన్నంగా ఉంటాయని, ఆదివాసీ గిరిజన గ్రామాలలో ఏ కార్యం తలపెట్టిన తప్పనిసరిగా పూజా కార్యక్రమాలు ఊరంతా కలిసి చేస్తారని ఆయన వారికి వివరించారు. ఇప్పటికి కొన్ని ఆదివాసీ గిరిజన గ్రామాలలో పాత సాంప్రదాయాలు పాటిస్తూ నేటి తరానికి మార్గదర్శకులుగా నిలుస్తూ గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలు అంతరించిపోకుండా కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన అన్నారు. అనంతరం మ్యూజి యంలో పొందుపరిచిన కళాకృతులను బృందం సభ్యులతో కలిసి పరిశీలించిన నాయకపోడు, కోయతెగ కళాకారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ట్రైబల్ మ్యూజియంను అభివృద్ధి పరచాలంటే మ్యూజియం లోని కళాకృతులు బాహ్య ప్రపంచానికి తెలిసే విధంగా ఉండాలని అన్నారు. మనలో ఉన్న కళను వేరేవారు గుర్తించాలంటే మనం తయారు చేసిన వస్తువులను టూరిస్టులు ఆకర్షించే విధంగా ఉండి, పది కాలాల పాటు మన్నికంగా ఉండేలా తయారు చేయాలని అన్నారు. త్వరలో ఇక్కడ ఉన్న వివిధ కళారూపాలు తయారు చేస్తున్న కళాకారులను హైదరాబాద్‌కు పంపి పెద్ద పెద్ద మాల్స్‌లలో ఉండే విధంగా అవగాహన కల్పిఆస్తమని, మీరు తయారు చేసే వస్తువులు కోయ బొమ్మలే కాకుండా ఇంటికి పనికి వచ్చే ప్రతి వస్తువును శాస్త్రీయ పరంగా తయారు చేసి అమ్మకాలు జరిపేలా చూస్తామని, మ్యూజియం చూడడానికి వచ్చే ప్రతి ఒక్కరు ఆదివాసీ వంటకాలు ఆదివాసీ వంటకాలు తయారు చేసి ఆదివాసీ వంటకాలు రుచి చూసి, ఈ కళాకృతులకు సంబంధించిన ప్రతి వస్తువును ఆర్డర్ తీసుకుని వారికి నెలలో అందించినప్పుడే మీ కళలపై వచ్చిన వారికి నమ్మకం కలుగుతందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికాణి మణెమ్మ, ఏసీఎంవో రమణయ్య, ఏటీడీవో అశోక్‌కుమార్, ఆరై నరసింహారావు, మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# డియంహెచ్‌ఓగా సుబ్బారావు బాధ్యతలు స్వీకరణ



**ఖమ్మం, ఆగస్టు 19, ప్రభాతవార్త :**
ఖమ్మం జిల్లా డిఎం అండ్ హెచ్‌ఓగా డార్టర్ వి.సుబ్బారావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. డాకస్టర్ మాలతిని జిల్లా కలెక్టర్ ప్రభుత్వానికి సరెండర్ చేయడంతో ఆమె స్థానంలో జిలాన్ల క్షయ నివారణ అధికారిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ సుబ్బారావును జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా కలెకస్టర్ బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆయన డిఎం అండ్ హెచ్‌ఓగా డాక్టర్ సుబ్బారావు బాధ్యతలు చేపట్టారు.

## పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో రాఖీ వేడుకలు



**ఖమ్మం, ఆగస్టు 19, ప్రభాతవార్త :**
రాఖీ పౌర్ణమి వేడుకలు ఖమ్మంలోని తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. వేడుకల సందర్భంగా పలువురు మహిళలుక్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబురు దయాకర్ రెడ్డికి రాఖీ కట్టి ఆశీర్వాదం తీసుకున్నారు. అదేవిధంగా ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడులో గ్రామ మాజీ సర్పంచ్ శివారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన రాఖీ వేడుకల్లోనూ దయాకర్ రెడ్డి పాల్గొన్నారు. రాఖీ వేడుక జరుపుకుంటున్న సోదర సోదరీమణులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# వైద్యవృత్తిని అబాసుపాలు చేస్తున్న వైద్యురాలి సర్టిఫికేట్‌ను రద్దు చేయాలి

**-సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్**




**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**
భద్రాచలం పట్టణంలోని ఎస్బీఐ ఆఫీసు దగ్గర గల ప్రైవేటు వైద్యశాల లోని వైద్యురాలు గత నాలుగు నెలల కిందట తల్లికి తెలియకుండా బిడ్డను రూ.2లక్షలకు విక్రయం చేసిందని, వారిపై ఇప్పటి వరకు వైద్యశాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ పార్టీ తరుపున దాసరి సాయి అసహనం వ్యక్తం చేశారు. సోమవారం ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. చర్యలు తీసుకోకపోవడం కారణంగా మళ్ళీ అదే ఆసుపత్రిలో డెలివరీ కోసం వచ్చిన మహిళలకు కడుపు కోతే మిగిలిందని, చర్ల, వెంకటాపురం మండలాల నుంచి వచ్చిన గర్భిణీ స్త్రీలకు సకాలంలో వైద్యం అందక బిడ్డలు చనిపోయినా ప్రభుత్వ అధికారులు ఏ మాత్రం పట్టించుకోకుండా వారికి నచ్చిన రీతిలో విచారణ చేసి చేతులు దులుపుకున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు ఆసుపత్రిలో అబార్షన్ చేసి, దొడ్డిదారిన డబ్బులు సంపాదించడానికి ఆ మార్గాన్ని ఎంచుకుని స్త్రీలకు కడుపు కోతను మిగిలిస్తున్నారని మండిపడ్డారు.ఇదే క్రమంలో గత కొన్ని రోజుల కిందట భద్రాచలం బ్రిడ్జి కింద మగ శిశువు పడేసిన సంఘటన వెలుగు చూసిందని, ఆ ఘటనపై శిశువుకు జన్మనిచ్చిన తల్లి మీడియా ముందుకు వచ్చి నాకు న్యాయం చేయాలని కోరుతున్న ఘటన కలచి వేసిందని అన్నారు. ఈ విషయాలపై సమగ్ర విచారణ చేసి గతంలో జరిగిన విషయాలను దృష్టిలో పెట్టుకుని ఈ నెల 12వ తేదీన జరిగిన సంఘటనపై పూర్తి విచారణ చేసి వైద్యశాఖ అధికారులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ స్పందించి హస్పిటల్‌ను సీజ్ చేసి, డాక్టర్ సర్టిఫికేట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల పార్టీ ఆధ్వర్యంలో హస్పిటల్ ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ డివిజన్ నాయకులు మునిగేలా శివప్రశాంత్, కొండా చరణ్, బుర్ర నారాయణ, మల్లయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

ఖమ్మం జిల్లా : కూసుమంచి, తిరుమలాయపాలెం,
వైరా టౌన్, ఏన్కూరు, ఖమ్మం టౌన్, అర్బన్,
క్రైం, వ్యవసాయం,
భద్రాద్రి కొత్తగూడెం : సుజాతనగర్,
మణుగూరు రూరల్,

వార్త

సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364